# మన జనప్రగతి

తెలుగు దినపత్రిక

నిజం మా ధర్మం | వార్త మా వంతు | అభివృద్ధి మా లక్ష్యం

సంపుటి : 6 సంచిక : 133 పేజీలు : 8 వెల : రూ.2/- మంగళవారం 09 జూన్ 2026 వైఎస్సార్ కడప

Circulated by Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool

## విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఘోర ప్రమాదం

9 మంది మృతి, పలువురికి గాయాలు

స్టీల్‌ప్లాంట్‌లో ఉక్కుద్రవాన్ని లిఫ్ట్ చేస్తుండగా ప్రమాదం



2లో

## అంగీకారం ఉన్న సంబంధాన్ని తప్పుపట్టలేం

- అది వ్యక్తిత్వంపై మచ్చ కాదు : సుప్రీం వ్యాఖ్యలు
- అంగీకారం ఉన్న సంబంధాన్ని తప్పుపట్టలేం



2లో




## మోడీ పాలనతో చిక్కుల్లో దేశం

- సర్ ప్రక్రియతో లక్షలాది మంది ఓట్లు గల్లంతు
- రాజకీయ వేధింపులకు దర్యాప్తు సంస్థల దుర్వినియోగం
- ఇండియాకూటమి భేటీలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే

**న్యూఢిల్లీ,మన జనప్రగతి జూన్ 08:** ప్రధాని నరేంద్ర మోదీ పాలనతో భారతదేశం సమస్యల్లో పడిందని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. మోదీ హయాంలో రాజ్యాంగంపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని.. బీజేపీయేతర రాష్ట్రాలపై కేంద్రం వివక్ష మిగతా2లో...

## ప్రజల భవిష్యత్ బాగు చేసే బాధ్యత ప్రభుత్వానిదే...



- భూ సమస్యల పరిష్కారం కోసం బ్లాక్‌చైన్ టెక్నాలజీ
- క్యూఆర్ కోడ్‌తో రాజముద్ర కలిగిన పాస్ పుస్తకాలు జారీ
- ట్యాంపర్ చేయకుండా పకడ్బందీగా భూ రికార్డులు
- గత ప్రభుత్వ హయాంలో ప్రజల మధ్య చిచ్చు పెట్టారు
- గొడ్డలి పట్టే వారికి నాగలి పట్టే వారి బాధలు ఎలా తెలుస్తాయి
- ఆక్వా రైతుల సమస్యలను పరిష్కరిస్తున్నాం
- సిద్ధాంతంలో పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ
- సాగు,తాగునీటికి ఇబ్బంది లేకుండా చూస్తున్నామన్న చంద్రబాబు

**భీమవరం,మన జనప్రగతి జూన్ 08:** ప్రజల భవిష్యత్ బాగు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం బ్లాక్‌చైన్ టెక్నాలజీని తీసుకొచ్చామని సీఎం తెలిపారు. క్యూఆర్ కోడ్‌తో రాజముద్ర కలిగిన పాస్ పుస్తకాలు జారీ చేశామన్నారు. ఇప్పుడు రైతుల భూ రికార్డులను ఎవరూ ట్యాంపర్ మిగతా2లో...



## ఆంధ్రా పేపర్ మిల్స్‌తో గోదావరిని కాలుష్యం

షోకాజ్ నోటీసులు జారీ చేయండి

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశం

**అమరావతి,మన జనప్రగతి జూన్ 08:** గోదావరిలో కాలుష్యానికి కారణమవుతున్న ఆంధ్రా పేపర్ మిల్స్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కాలుష్య నియంత్రణ మండలి అధికారులను ఆదేశించారు. ఇటీవల రాజమహేంద్రవరంలో గోదావరి నది మిగతా2లో...

## సిగరెట్‌లా ..సమాజానికి వైసిపి తీవ్ర హానికరం

- ఈ విషయాన్ని కూటమి నేతలు రోజూ చెప్పాల్సిందే
- నంద్యాల పర్యటనలో ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్




**నంద్యాల,మన జనప్రగతి జూన్ 08:** సిగరెట్ తాగడం ఎంత హానికరమో.. సమాజానికి వైసీపీ అంతకంటే హానికరమని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ హెచ్చరించారు. ఈ విషయాన్ని ప్రతిరోజూ కూటమి నేతలు ప్రజలకు చెప్పాలని పేర్కొన్నారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కేశవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మన ప్రత్యర్థి ప్రజాస్వామ్యవాది కాదని.. అధికారం కోసం ఎన్ని అడ్డదార్లయినా తొక్కేందుకు సిద్ధపడతారని ఎద్దేవా చేశారు. మిగతా2లో...



## హోర్ముజ్ జలసంధి మూసివేత

- సంక్షోభం కొనసాగితే ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం
- దేశంలో 30 నుంచి 60 రోజులకు సరిపడా ఇంధన నిల్వలు
- కేంద్ర పెట్రోలియం, సహజవాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ

**న్యూఢిల్లీ,మన జనప్రగతి జూన్ 08:** హోర్ముజ్ జలసంధి మూసి ఉంచినప్పటికీ దేశంలో ఇంధన నిల్వలకు ఢోకా లేదని కేంద్ర పెట్రోలియం, సహజవాయువుల శాఖ మంత్రి హర్దీప్ మిగతా2లో...

## రవాణాశాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ కట్టుదిట్టం

- అధికారులతో సమీక్షలో మంత్రి పొన్నం వెల్లడి




2లో




## బిహార్‌లో రోడ్డు ప్రమాదం..


ముగ్గురు నెల్లూరు జిల్లా వాసులు మృతి



**అమరావతి,మన జనప్రగతి జూన్ 08:** తీర్థయాత్రలకు బయలు దేరిన నెల్లూరు జిల్లా వాసుల బస్సుకు ప్రమాదం జరిగి ముగ్గురు యాత్రికులు దుర్మరణం పాలయ్యారు. లారీని ఓవర్ టేక్ చేయబోయిన యాత్రీకుల ప్రైవేట్ బస్సు ప్రమాదానికి గురైంది. మృతులు హజరయ్య, వెంకటేశ్వర్లు, పద్మావతిగా గుర్తించారు. జిల్లాలోని సంగం,ఆత్మకూరు, దుత్తలూరు గ్రామాలకు చెందిన 43 మంది మిగతా2లో...

## 10న ఎన్డీఏ పాలిత రాష్ట్రాల సిఎం, డిప్యూటి సిఎంల భేటీ

- నేడు ఢిల్లీకి వెళ్లనున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్



**అమరావతి,మన జనప్రగతి జూన్ 08:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మంగళవారం ఢిల్లీకి వెళ్లనున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన జూన్ 10వ తేదీన నిర్వహించనున్న ఎన్డీఏ ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రుల సమావేశంలో వీరు పాల్గొననున్నారు. మోదీ ప్రభుత్వం కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ఈ సమావేశానికి ప్రాధాన్యం ఏర్పడింది. దేశవ్యాప్తంగా ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు హాజరుకానుండగా, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, రాష్ట్రాలతో సమన్వయం వంటి అంశాలపై చర్చ జరిగే అవకాశం ఉంది. దేవిధంగా, త్వరలో జరగబోయే కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ అంశం కూడా ఈ సమావేశంలో ప్రస్తావనకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. మిగతా2లో...

మనజనప్రగతి
తెలుగు దినపత్రిక
నిజం మా ధర్మం | వార్త మా వంతు | అభివృద్ధి మా లక్ష్యం

09 - 06 - 2026

# మోడీ పాలనతో చిక్కుల్లో దేశం

(మొదటి పేజీ తరువాయి)

చూపుతోందని మండిపడ్డారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను రాజకీయ వేధింపులకు వాడుకుంటున్నారని ఆరోపించారు. సోమవారం ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో ఇండియా బ్లాక్ కూటమి పార్టీల నేతలు సమావేశమయ్యారు. మోదీ ప్రభుత్వంలో దేశం ఎదుర్కొంటున్న రాజకీయ, ఆర్థిక, సామాజిక, విదేశాంగ విధాన సవాళ్లపై చర్చించారు. ఈ సందర్భంగా కూటమి పార్టీలను ఉద్దేశించి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రసంగించారు. దేశ ఆర్థిక పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉందని ఆయన అన్నారు. ఉద్యోగాల కల్పనకు అవసరమైన పెట్టుబడులు దేశానికి రావడం లేదని పేర్కొన్నారు. పలు రంగాల్లో ప్రైవేట్ గుత్తాధిపత్యాలు పెరుగుతున్నాయని తెలిపారు. మరోవైపు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ తో లక్షలాది మంది ప్రజలు ఓటు హక్కును కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎస్ఎమ్ఈ రంగం తీవ్ర సంక్షోభంలో పడిందన్నారు. మోదీ ప్రభుత్వంలో పరీక్షల నిర్వహణ వైఫల్యాలతో యువత నష్టపోతున్నారని ఖర్గే చెప్పుకొచ్చారు. మూడేళ్ల క్రితం ఇండియా కూటమి ఏర్పడిందని, పార్లమెంటులో ఇటీవల దాని బలం ఏంటో అధికార పక్షం రుచి చూసిందన్నారు. లోక్‌సభలో మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన డీలిమిటేషన్ బిల్లును ఓడించేందుకు ఈ ఏడాది ఏప్రిల్ 17న కూటమి పార్టీలు దృఢంగా ఏకమయ్యాయని ఖర్గే ప్రశంసించారు. ఇప్పుడు ఆ స్ఫూర్తిని మరింత బలోపేతం చేసుకుని ముందుకు సాగాలన్నారు. దేశం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రతిపక్షం ఐక్యంగా ఉండాలన్నారు. కీలక సమావేశానికి 23 ప్రతిపక్ష పార్టీల నేతలు హాజరయ్యారు. వారిలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్, తేజస్వీ యాదవ్, మమతా బెనర్జీ, దీపాంకర్ భట్టాచార్య, మెహబూబా ముఫ్తీ, సుప్రియా సూలే, బ్రివన్ థోల్ తదితరులు ఉన్నారు. అయితే, కీలక భాగస్వాములైన డీఎంకే, ఆప్ పార్టీలు మాత్రం సమావేశానికి దూరంగా ఉన్నాయి.

# ప్రజల భవిష్యత్ బాగు చేసే బాధ్యత ప్రభుత్వానిదే...

(మొదటి పేజీ తరువాయి)

చేయలేరని అన్నారు. సోమవారం సిద్దాంతంలో రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను సీఎం పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. భవిష్యత్తులో తాగు నీరు, సాగునీరుకి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకునే బాధ్యతను మంత్రి రామానాయుడికి అప్పగించామన్నారు. ఎప్పుడు చూసినా గోదావరి జిల్లా ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు. పంటలు పండించడంలో జిల్లాలో రైతులకు మించిన వారు లేరని కొనియాడారు. రాయలసీమ, విశాఖ జిల్లాల్లో పరిశ్రమల కోసం భూములు కావాలంటే ఇస్తారని.. ఇక్కడ మాత్రం సెంటు భూమి కూడా ఇవ్వరని అన్నారు. అక్వా రైతుల సంక్షేమం కోసం ఓ ప్రణాళిక రూపొందించనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ప్రశాంతంగా ఉండే ఈ జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో ప్రజల మధ్య చిచ్చు పెట్టారని.. గొడవలు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ప్రజల భూములను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టిందని మండిపడ్డారు. గొడ్డలి పట్టుకునే వారికి నాగలి పట్టుకున్న రైతు గుర్తుకు రాలేదని వ్యాఖ్యానించారు. 'మీ భూమి మీద సైకో ఫొటో వేశారు. భూమి మీది.. ఫొటో సైకోది.. నిద్ర లేస్తూనే ఆయన మొహం చూడాల్సి వచ్చేది. జగన్ పిచ్చితనానికి ట్రీట్‌మెంట్ ఎక్కడ ఉందో తెలీదు. మీకేమైనా తెలిస్తే, ఆ అడ్రస్ ఆయనకు పంపుతాను'




అంటూ సీఎం చంద్రబాబు సెటైరికల్ కామెంట్స్ చేశారు. రీసర్వేలో రైతులను భాగస్వాములను చేశామని చెప్పారు. 6,688 గ్రామాల్లో రీసర్వే నిర్వహించి భూ రికార్డులు అప్‌డేట్ చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు 26 లక్షల పాస్ పుస్తకాలను పంపిణీ చేశామన్నారు. నిషేధిత జాబితా 22ఎలో ఉన్న భూ సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు. రైతుల ఖాతాల్లో రూ.8వేల కోట్ల అన్నదాత సుఖీభవ నిధులు జమ చేశామని చంద్రబాబు వెల్లడించారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతులకు నగదు చెల్లింపులు జరుగుతున్నాయన్నారు. త్వరలో ఆక్వా రైతుల సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. రాష్ట్రంలో భూ రికార్డుల సంస్కరణలు, రైతుల హక్కుల పరిరక్షణ, వ్యవసాయాభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. గోదావరి జిల్లాలు దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా నిలిచాయని కొనియాడిన సీఎం.. ఈ ప్రాంత రైతులు భూమిని సమర్థంగా వినియోగించుకుని వ్యవసాయాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ప్రశంసించారు. ఇప్పుడు రైతుల భూ రికార్డులను ఎవరూ ట్యాంపర్ చేయలేరని, భూ సమస్యల పరిష్కారం కోసం బ్లాక్ చైన్ టెక్నాలజీ తీసుకొచ్చాం సీఎం చెప్పుకొచ్చారు. భూమి రికార్డులను మరింత భద్రంగా ఉంచేందుకు ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను వినియోగిస్తోంది. బ్లాక్‌చైన్ టెక్నాలజీ, క్యూఆర్ కోడ్‌లు, అధునాతన భద్రతా ఫీచర్లతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేస్తున్నాము. కరెన్సీ నోట్లకు ఉండే భద్రతా ప్రమాణాల తరహాలో రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు రైతులకు అందిస్తున్నాము. రీ-సర్వే, ఈ-కేవైసీ ప్రక్రియల అనంతరం మాత్రమే పాస్ పుస్తకాలు ముద్రిస్తున్నామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 6,688 గ్రామాల్లో రీ-సర్వే పూర్తి చేసి 26.46 లక్షల మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేసాము. ఇంకా 62.32 లక్షల పుస్తకాలు పంపిణీ చేయాల్సి ఉంది, నిర్ణీత గడువులోగా 90 లక్షల మంది భూ యజమానులకు పాస్ పుస్తకాలు అందజేయడమే లక్ష్యం. గత పాలనలో ఏర్పడిన సమస్యలను పరిష్కరించేందుకు మూడు సంవత్సరాల పాటు కృషి చేయాల్సి వచ్చింది. ఆక్వా రంగం రాష్ట్ర, దేశ ఆర్థిక వ్యవస్థలకు కీలకమని పేర్కొన్న సీఎం, ఆ రంగానికి అన్ని విధాలా మద్దతు కొనసాగుతుందని హామీ ఇచ్చారు. ఆక్వా పరిశ్రమ నుంచి వచ్చే వ్యర్థాలను వినియోగించి న్యూట్రాస్యూటికల్ ఔషధాల తయారీకి అవకాశాలు ఉన్నాయని కూడా సూచించారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన లక్ష్యాలతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# సిగరెట్‌లా ..సమాజానికి వైసిపి తీవ్ర హానికరం

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం నంద్యాల జిల్లాలో మంత్రి పయ్యావుల కేశవ్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం చంద్రబాబు ఎప్పుడూ లైన్ దాటి అధికారాన్ని ఉపయోగించరని, కానీ జగన్ రెడ్డి రోజూ లైన్ దాటుతారని చెప్పారు. ఏపీలో జగన్ అరాచక పాలన మళ్లీ రాకూడదంటే.. 'గొడ్డలి పార్టీ నెవర్ అగైన్, కూటమి అగైన్ అండ్ అగైన్' అని చాటి చెప్పాలని మంత్రి పయ్యావుల కేశవ్ పిలుపునిచ్చారు. ప్రజలు ఇచ్చిన 93శాతం స్ట్రైక్ రేటుతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిందని వ్యాఖ్యానించారు. నాడు పోలింగ్ బూత్ స్థాయిలో వెనకడుగు వేయకుండా జెండా పట్టుకుని నిలబడిన ప్రతి కార్యకర్త శ్రమ, ధైర్యమే ఈ విజయానికి కారణమని పేర్కొన్నారు. కార్యకర్తల త్యాగాలను మరిచిపోతే ఏ రాజకీయ నాయకుడు, ఏ రాజకీయ పార్టీ కూడా మనుగడ సాగించలేదని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలుగా గెలవబోయే నాయకులందరి కోసం తాము కష్టపడాల్సిన సమయం ఆసన్నమైందని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. గ్రూపు రాజకీయాలు కడితే పతనం తప్పదని మంత్రి పయ్యావుల హెచ్చరించారు. కార్యకర్తలు, నేతలు అలకలు వీడాలని అన్నారు. కార్యకర్తలు, నాయకులు ఎవరూ అలిగి పార్టీకి దూరమవ్వద్దని చెప్పారు. కొట్లాడి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. రాయలసీమ రాజకీయాల్లో అప్రమత్తత అవసరమని తెలిపారు. గొడ్డలి పార్టీపై నిరంతర పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మనం ప్రభుత్వంలో ఉన్నామని నిద్రపోవద్దని చెప్పారు. టీడీపీ శ్రేణులు ఓటర్ లిస్ట్‌పై పట్టు సాధించాలని దిశానిర్దేశర చేశారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.



# బిహార్‌లో రోడ్డు ప్రమాదం..

(మొదటి పేజీ తరువాయి)

ప్రయాణికులు కాశీ యాత్రకు బయలు దేరారు. ఆదివారం గయ్య పుణ్యక్షేత్రాన్ని దర్శించుకుని వారణాసికి వెళ్తుండగా ఔరంగాబాద్ జిల్లాలో లారీని ఓవర్‌టేక్ చేయబోయి ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా మరో 15 మందికి గాయాలయ్యాయి. వీరిని సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు.మరణవార్త తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, హోం మంత్రి అనిత, మంత్రులు నారాయణ, ఆనం రాంనారాయణ రెడ్డి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతదేహాలను స్వస్థలాలకు రప్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

# రవాణాశాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ కట్టుదిట్టం

**• అధికారులతో సమీక్షలో మంత్రి పొన్నం వెల్లడి**



**హైదరాబాద్,మన జనప్రగతి జూన్ 08:** ప్రయాణికుల భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలో రవాణా శాఖ ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా రవాణా శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను మరింత కట్టుదిట్టం చేస్తామన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓవర్ లోడింగ్, ఫిట్‌నెస్ లేని వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. అలాగే పన్నులు చెల్లించని వాహనాలకు భారీ జరిమానాలు విధిస్తామని స్పష్టం చేశారు. అవసరమైతే వాహనాల సీజ్‌కు ఆదేశాలు ఇస్తామన్నారు. ఉమ్మడి జిల్లాల వారీగా 10 ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర స్థాయిలో రెండు స్పెషల్ స్క్వాడ్‌ల ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. స్కూల్ బస్సులు, మినీ వ్యాన్‌లకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాల్సిందేనని తెలిపారు. సామర్థ్యానికి మించి విద్యార్థులను రవాణా చేస్తే.. అలాంటి వాహనాలను సీజ్ చేస్తామన్నారు. ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల పన్నులు ఎగ్గొట్టే వాహనాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని చెప్పారు. స్లీపర్ బస్సుల్లో నిబంధనల ఉల్లంఘనలకు ఇకపై చెక్ పెడతామన్నారు. త్రైమాసిక పన్నులు చెల్లించని వాహన యజమానులపై భారీ జరిమానాలు విధించడంతో పాటు అవసరమైతే వాహనాలను సీజ్ చేయాలని పేర్కొన్నారు. అలాగే ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని స్లీపర్ బస్సుల్లో నిబంధనల ఉల్లంఘనలను ఏమాత్రం ఉపేక్షించవద్దని, ఉల్లంఘనలు గుర్తించిన వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. సమీక్షా సమావేశంలో స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్,రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, అడిషనల్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ రమేష్, జెటిసి చంద్రశేఖర్ గౌడ్,డిటిసి రవీందర్ కుమార్, వెంకట రమణ, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఘోర ప్రమాదం

**విశాఖ, మన జనప్రగతి జూన్ 08:** విశాఖ స్టీల్ ప్లాంట్లో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఉక్కుకర్మాగారంలోని ఎస్ఎంఎస్-2, ఎస్టీసీ-3, హీట్ ఎస్టీలో భారీ మొత్తంలో ఉక్కుద్రవం లీకవ్వడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో 9 మంది మృతి చెందగా పలువురికి గాయాలయ్యాయి. ఉక్కుద్రవాన్ని లిఫ్ట్ చేస్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్టుగా తెలుస్తోంది. ప్రమాదంలో పది మంది తీవ్రంగా గాయపడినట్టు గా సమాచారం. కాగా మంటలు చెలరేగడంతో కార్మికులు, ఉద్యోగులు ఒక్కసారిగా బయటకు పరుగులు తీశారు. మంటలను అదుపు చేసేందుకు స్టీల్ప్లాంట్ అగ్నిమాపక సిబ్బంది చర్యలు చేపట్టారు.**ప్రమాద ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి..** విశాఖ స్టీల్ప్లాంట్లో జరిగిన ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనపై ఆయన అధికారులతో మాట్లాడారు. పలువురు కార్మికులు చనిపోవడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన ఆయన ప్రస్తుత పరిస్థితిని తెలుసుకున్నారు. సహాయక చర్యల గురించి స్టీల్ ప్లాంట్ అధికారులు సీఎంకు వివరించారు. అన్నిశాఖల సమన్వయంతో సహాయ చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు.

# అంగీకారం ఉన్న సంబంధాన్ని తప్పుపట్టలేం

**న్యూఢిల్లీ,మన జనప్రగతి జూన్ 08:** వివాహానికి ముందు పరస్పర అంగీకారంతో కూడిన సంబంధం, వ్యక్తిత్వానికి మచ్చ కాదని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. అటువంటి సంబంధాన్ని ఆ వ్యక్తి గుణానికి మచ్చగా పరిగణించలేమని పేర్కొంది. అధికారులు మారుతున్న సామాజిక ప్రమాణాల పట్ల సున్నితంగా వ్యవహరించాలని వ్యాఖ్యానించింది. జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన బెంచ్ ఈ వ్యాఖ్యలు చేసింది. క్రమశిక్షణ కలిగిన బలగాల్లో రిక్రూట్‌మెంట్ సమయంలో వ్యక్తిత్వ ధృవీకరణ అనేది అంతర్భాగంగా కొనసాగుతుందని, కానీ సమకాలీన సమాజంలో వివాహ పూర్వ సంబంధాలు సర్వసాధారణమవుతున్నాయని పేర్కొంది. అందువల్ల వీటిని ఒక వ్యక్తి వ్యక్తిత్వంపై నింద వేయడానికి సాకుగా ఉపయోగించరాదని పేర్కొంది. నేటి సమాజంలో మారుతూ వస్తున్న పరిస్థితులను అధికారులు కూడా గమనంలోకి తీసుకోవాలని కోరింది. పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థి సెలక్షన్‌ను తెలంగాణా రాష్ట్ర స్థాయి పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు రద్దు చేసిన కేసులో ఈ రూలింగ్ వెలువడింది. సదరు అభ్యర్థి విఫలమైన ప్రేమ వల్ల తలెత్తిన క్రిమినల్ కేసులో వున్నందుకు ఆ సెలక్షన్‌ను రద్దు చేశారు. దీనిపై ఆ అభ్యర్థి చేసుకున్న అప్పీల్‌ను విచారణకు స్వీకరిస్తూ, డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేసింది. అంతకుముందు తెలంగాణా హైకోర్టు సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును పునరుద్ధరించింది.

# ఆంధ్రా పేపర్ మిల్స్‌తో గోదావరిని కాలుష్యం

(మొదటి పేజీ తరువాయి)

కాలుష్యాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆ రోజు సేకరించిన నమూలను ప్రయోగశాలలో పరీక్షించిన అనంతరం వచ్చిన నివేదికలపై రాజమహేంద్రవరం జిల్లా అధికారులతో పవన్ సమీక్షించారు. నిర్దేశిత పరిమాణం కంటే భారీ స్థాయిలో ప్రమాదకర రసాయనాలు గోదావరిలో కలుస్తున్నట్లు నివేదికలో తేలిందన్నారు. ఇంత జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. నెలకోసారి నమూనాలు సేకరిస్తున్నట్లు అధికారులు బదులు ఇచ్చారు. మరి అలాంటప్పుడు ఇంత కలుషితమవుతుంటే చర్యలు ఎందుకు తీసుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. వెంటనే ఆంధ్రా పేపర్ మిల్స్ యాజమాన్యానికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలన్నారు. పర్యవేక్షణ సరిగా చేయని రాజమహేంద్రవరం కార్పొరేషన్‌కు కూడా నోటీసులు ఇవ్వాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాలు పరిశుభ్రమైన వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# హోర్ముజ్ జలసంధి మూసివేత

(మొదటి పేజీ తరువాయి)

సింగ్ పురీ తెలిపారు. 30 నుంచి 60 రోజుల వరకూ సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని కేంద్రమంత్రి తెలిపారు. అయితే పశ్చిమాసియాలో యుద్ధ సంక్షోభం సుదీర్ఘకాలం కొనసాగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు. సోమవారంనాడిక్కడ జరిగిన ఒక కార్యక్రమంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ... 'మరో 30 రోజులు హోర్ముజ్ జలసంధి మూతపడే ఉంటే ఏం జరుగుతుంది? దేశీయంగా మనకు తగినన్ని నిల్వలు ఉన్నాయి. 60-60-60 అని చెప్పగలను. అంటే 60 రోజులకు సరిపడా క్రూడాయిల్, నేచురల్ గ్యాస్, ఎల్‌పీజీ నిల్వలు ఉన్నాయి' అని హర్దీప్ సింగ్ పురీ చెప్పారు. స్వల్పకాలిక అంతరాయాలను భాగస్వామ్య దేశాల సపోర్ట్‌తో అధిగమించేందుకు అవసరమైన వ్యూహాత్మక ప్రణాళికలు తమ వద్ద ఉన్నాయని అన్నారు. పశ్చిమాసియాలో పరిస్థితి రెండు మూడు రకాలుగా ఉండొచ్చని, ఘర్షణలు విస్తరిస్తే అది అసాధారణ పరిస్థితి అవుతుందని, అది బాధాకరమని అన్నారు. ఒకవేళ హోర్ముజ్ జలసంధిని మూసి ఉంచిన పక్షంలో ప్రత్యామ్నాయ మార్గాల కోసం ఇప్పటికే చర్యలు ప్రారంభించామని చెప్పారు. యూఏఈ వంటి మంచి మిత్రులు మనకున్నారని, ఎల్పీజీ కార్గోలను నేరుగా మనకు పంపగలమని యూఏఈ నుంచి ప్రతిపాదన ఉందని, పరిస్థితులను సమర్ధవంతంగా ఎదుర్కోగలమని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతానికి దేశీయంగా స్ట్రాటజిక్ పెట్రోలియం సహా 30 నుంచి 60 రోజులకు సరిపడా అన్నిరకాల నిల్వలు ఉన్నాయని చెప్పారు. ఇవి 76 నుంచి 80 రోజులకు కూడా సరిపోవచ్చన్నారు.

# 10న ఎన్డీఏ పాలిత రాష్ట్రాల సిఎం, డిప్యూటీ సిఎంల భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఎన్డీఏ భాగస్వామ్య పార్టీల పాత్ర, భవిష్యత్తు రాజకీయ వ్యూహాలు, రాష్ట్రాల అభివృద్ధి ప్రణాళికలపై కూడా చర్చలు జరగవచ్చని సమాచారం. ఈ సమావేశంలో ఆంధప్రదేశ్‌కు సంబంధించిన కీలక అంశాలు, రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులు, కేంద్ర సహాయ నిధులు, పెండింగ్‌లో ఉన్న విభజన హామీలపై సీఎం చంద్రబాబు కేంద్ర నాయకత్వంతో చర్చించే అవకాశం ఉంది.

# వెటర్నరీ ఆస్పత్రిని ప్రారంభించిన మంత్రి తుమ్మల



**ఖమ్మం, మన జనప్రగతి జూన్ 08:**జిల్లాలోని వి. వెంకటాయపాలెంలో వెటర్నరీ ఆసుపత్రిని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... వెంకటాయపాలెం గ్రామానికి జిల్లాలో ఓ చరిత్ర ఉందన్నారు. ఎన్టీరామారావుతో ఈ గ్రామానికి వచ్చి ఇక్కడే భోజనం చేసినట్లు ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఇక్కడ భూగర్భ జలాలు లేకపోతే లిఫ్ట్ పెట్టమని అడిగితే, ఎన్టీ రామారావు ప్రభుత్వంలో లిఫ్ట్ ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం పెట్టాలని ప్రతిపాదన వచ్చినప్పుడు ఒక్కొక్కరూ ఒక్కోచోట పెట్టాలని కోరితే... వి.వెంకటాయపాలెంలో పెట్టినట్లు చెప్పారు. ప్రతి పని పదికాలాల పాటు ఉండేలా చేయించాలని మంత్రి అన్నారు. వెంకటాయపాలెం గ్రామాన్ని తన శక్తి మేరకు అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. 'మనకు పని చేసే మంచి ఆర్డీవో వచ్చారు.. ఆయనతో భూమి సర్వే చేయించుకోండి' అని అన్నారు. ఇళ్ల స్థలాలు నిజమైన పేద వాళ్లకి ఎన్ని ఉంటే అన్ని ఇచ్చేయాలని అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.

మన జనప్రగతి
తెలుగు దినపత్రిక
నిజం మా ధర్మం | వార్త మా వంతు | అభివృద్ధి మా లక్ష్యం
09 - 06 - 2026

# కల్తీ ఆహారం తిని ఆరోగ్యాలు పాడు చేసుకోవద్దు

## - ప్రపంచ ఆహార భద్రత దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం




**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జూన్ 08:-**నేటి కాలంలో ప్రజలు ఫాస్ట్ ఫుడ్‌లకు అలవాటు పడి ఆరోగ్యాలను పాడు చేసుకుంటున్నారని, కల్తీ రంగులు కలిపిన ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల అనేక రకాల వ్యాధులు వస్తున్నాయని శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ రాజగోపాల్ హెచ్చరించారు.ప్రపంచ ఆహార భద్రత దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం న్యాయ సేవాధికారిక సంస్థ సమావేశ భవనంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు అధ్యక్షులు జి. కబర్ధి, కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి సూచనలతో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వెంకట హరినాథ్ మాట్లాడుతూ ఆహారం సురక్షితంగా ఉండటం ప్రతి మనిషి ఆరోగ్యానికి అత్యంత అవసరమన్నారు. కలుషిత ఆహారం అనేక వ్యాధులకు కారణమవుతుందని, ఆహార తయారీ, నిల్వ, రవాణా, విక్రయాలలో పరిశుభ్రత పాటించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆహార భద్రతా ప్రమాణాలపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు.చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శివరామకృష్ణరావు మాట్లాడుతూ పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు సురక్షితమైన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని సూచించారు.ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ రాజగోపాల్ మాట్లాడుతూ గడువు ముగిసిన ఆహార పదార్థాలను వినియోగించరాదన్నారు. పండ్లు, కూరగాయలను శుభ్రంగా కడిగి ఉపయోగించాలని, తాగునీరు పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆహార వ్యర్థాలను తగ్గించడం కూడా ఆహార భద్రతలో భాగమేనన్నారు.అనంతరం జిల్లా న్యాయ సేవాధికారిక సంస్థ, లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్, నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, నైస్ యూత్ ఫర్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఆహార భద్రత దినోత్సవ ప్రచార గోడ పత్రికలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ప్యానల్ అడ్వకేట్లు, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

## - ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 112 ఫిర్యాదులు: ఎస్పీ విక్రాంత్ పాటిల్



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జూన్ 08:-** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశించారు.కర్నూల్ కొత్తపేట లో ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 112 ఫిర్యాదులు వచ్చాయి.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సిఐలు శివశంకర్ , రామయ్య నాయుడు , రామాంజులు పాల్గొన్నారు.

# ప్రజా అవసరాల భూములపై ఇచ్చిన అక్రమ పట్టాలు రద్దు చేయాలి: దూదేకొండ గ్రామ ప్రజలు




**పత్తికొండ మన జనప్రగతి జూన్ 08:**దూదేకొండ గ్రామంలో ప్రభుత్వ కార్యాలయాల ముందు మరియు ప్రజా అవసరాల కోసం కేటాయించిన భూములపై అక్రమంగా పొందిన పట్టాలను వెంటనే రద్దు చేసి, ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట గ్రామస్తులు ధర్నా నిర్వహించి వినతిపత్రం సమర్పించారు.గ్రామంలోని రైతు భరోసా కేంద్రం, చెత్త తయారీ సంపద కేంద్రం ముందు ఉన్న ప్రభుత్వ భూములను కొందరు అక్రమంగా ఆక్రమించుకున్నారని వారు ఆరోపించారు. ప్రజా అవసరాల కోసం కేటాయించిన భూములపై నిబంధనలకు విరుద్ధంగా పట్టాలు సృష్టించుకుని ఆక్రమణలకు పాల్పడ్డారని పేర్కొన్నారు.గ్రామ ప్రజలు మాట్లాడుతూ, సర్వే నంబర్ 816లో దళితులు, వాల్మీకి వర్గాల వారు ఎన్నో ఏళ్లుగా అంత్యక్రియలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అలాగే సర్వే నంబర్ 537లో పిచ్చిగుంట్ల, బోయ వర్గాలకు చెందిన వారు అంత్యక్రియలు నిర్వహించుకుంటున్నారని చెప్పారు. మిగిలిన భూమిని ప్రజా అవసరాలకు ఉపయోగిస్తున్నప్పటికీ, కొందరు వ్యక్తులు అక్రమంగా పట్టాలు పొందారని ఆరోపించారు.అలాగే సర్వే నంబర్ 910లో పత్తికొండ-కర్నూలు ప్రధాన రహదారి పక్కన ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించుకున్నారని తెలిపారు. మరోవైపు, గాజుల భాస్కర్ అనే వ్యక్తి 1986లో సర్వే నంబర్ 530లోని భూమిని ప్రభుత్వానికి ఇంటి స్థలాల కోసం విక్రయించినప్పటికీ, మిగిలిన భూమిని తన పేరుతో నమోదు చేసుకుని విక్రయించారని ఆరోపించారు.ప్రస్తుతం గ్రామంలో ఎవరైనా మరణిస్తే అంత్యక్రియలు నిర్వహించేందుకు సరిపడా స్థలం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజా అవసరాల కోసం కేటాయించిన భూములను ఇతరులకు కేటాయించడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు.ఈ విషయంపై ఇప్పటికే వీఆర్ఓ, ఎమ్మార్వోలకు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే, ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను తొలగించి, అక్రమ పట్టాలను రద్దు చేసి భూములకు రక్షణ కల్పించాలని గ్రామ ప్రజలు కోరారు.ఈ కార్యక్రమంలో మూల మురళి నాయుడు, కొడం మోహన్, తలారి పరమేష్, బడెద్దుల రామాంజని, మూల రంగన్న, పిచ్చిగుంట్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# యోగా ద్వారా మానసిక ప్రశాంతత శారీరక ధృడత్వం

## జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనండి: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.




**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జూన్ 08:-**యోగా ద్వారా మానసిక ప్రశాంతత, శారీరక ధృడత్వం కలుగుతుందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "యోగాంధ్ర" కార్యక్రమంలో భాగంగా సోమవారం ఓర్వకల్లు మండలంలోని రాక్ గార్డెన్ లో పర్యాటక యోగ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగాను కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ప్రతి ఒక్కరూ తమ శారీరక, మానసిక ఆరోగ్యాభివృద్ధి కోసం స్వచ్ఛందంగా యోగాను అలవాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాన్ని గ్రామ స్థాయి వరకు విస్తరించేందుకు ఇప్పటికే 200 మంది మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ అందించామని కలెక్టర్ తెలిపారు. మాస్టర్ ట్రైనర్లు మండల స్థాయి ట్రైనర్లుగా గ్రామ స్థాయి ట్రైనర్లను తయారు చేసి వారి ద్వారా ప్రజలకు యోగా సాధనపై అవగాహన కల్పిస్తారన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలందరూ యోగాంధ్రలో నమోదు చేసుకుని జూన్ 21న నిర్వహించే మెగా యోగా కార్యక్రమంలో పాల్గొని సర్టిఫికెట్లు పొందాలని కలెక్టర్ కోరారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు జిల్లాలో పర్యాటక ప్రదేశాల్లో కూడా యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. రాక్ గార్డెన్‌లో సుమారు 500 మంది పాల్గొనగా, జిల్లాలో ఎంపిక చేసిన 6 ప్రధాన దేవాలయాల్లో కూడా యోగా ప్రదర్శనలు, సామూహిక యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. యోగాంధ్రలో భాగంగా గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో యోగా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా స్థాయిలో ఎంపికైన ప్రతిభావంతులు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లాకు గుర్తింపు తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. విజేతలు సర్టిఫికెట్లు, బహుమతులు అందుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ముందుగా డాక్టర్ అబ్దుల్ కలాం మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన అడ్వాన్స్ యోగ కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్,డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ,టూరిజం రీజినల్ డైరెక్టర్ ఓబులమ్మ,జిల్లా పరిషత్ సీఈఓ రమణా రెడ్డి,డి.ఆర్.డి.ఏ పిడి రమణా రెడ్డి,డ్వామా పిడి నరసింహ రెడ్డి,కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్,డిపిఓ భాస్కర్,సెట్కూర్ సీఈవో వేణుగోపాల్,టూరిజం అధికారి లక్ష్మీ నారాయణ,యోగంధ్ర ఆయుష్ జిల్లా నోడల్ అధికారి డా.అమర్నాథ్, ఆయుష్ మెడికల్ అధికారి చంద్రిక, సీనియర్ వైద్యులు డా.కే.వి.ఎన్ ప్రసాద్,రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్,జిల్లా యోగ సంఘం ప్రధాన కార్యదర్శి మునిస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన గడువులోపు అర్జీలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టండి: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జూన్ 08:-**అర్జీలను నిర్దేశించిన గడువులోపు నాణ్యతతో పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి సమస్యల వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వికలాంగులు, వృద్ధులతో స్వయంగా మాట్లాడి వారి నుండి అర్జీలను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకొని, సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రీవెన్స్ స్వీకరణ ప్రక్రియ పూర్తయ్యిన వెంటనే, అదే రోజు అన్ని ఫిర్యాదులను ఆన్లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం చేయకూడదన్నారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు హెచ్ఓడి లు అర్జిదారులకు స్వయంగా ఫోన్ చేసి వారి సమస్యను పరిష్కరించకపోతే దానికి గల కారణాలను వివరించాలన్నారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీలను పెండింగ్ లేకుండా ఆడిట్ చేయాలన్నారు. ఫీడ్‌బ్యాక్‌లో ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని, సమస్యల పరిష్కారం మరింత నాణ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏ ఒక్క అర్జీ కూడా బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకూడదన్నారు. ఎట్టి పరిస్థితుల్లో అర్జీలు రీ ఓపెన్ కాకూడదన్నారు.. అదే విధంగా ఎట్ టు వ్యూ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను చూడాలన్నారు. అధికారులు అర్జిదారులతో మర్యాదగా, సహానుభూతితో వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డి ఆర్ ఓ సి.వెంకట నారాయణమ్మ, డిఆర్డిఏ పిడి రమణ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామసుబ్బయ్య,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ సమగ్రాభివృద్ధికి 'తిరుపతి ఎకనామిక్ రీజియన్'

## సోలార్ ప్రాజెక్టులు, పరిశ్రమల కోసం ప్రభుత్వ భూముల గుర్తింపుకు ఆదేశాలు




**కర్నూలు జిల్లా బ్యూరో మన జనప్రగతి జూన్ 08:-**రాయలసీమతో పాటు నెల్లూరు జిల్లాల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం "తిరుపతి ఎకనామిక్ రీజియన్"ను ఏర్పాటు చేసినట్లు ఎక్సైజ్, గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, తిరుపతి ఎకనామిక్ రీజియన్ సీఈవో ముఖేష్ కుమార్ మీనా తెలిపారు.సోమవారం కర్నూలు కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా సమగ్రాభివృద్ధి, భవిష్యత్ దార్శనికతపై అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో సమతుల అభివృద్ధి సాధన కోసం విశాఖపట్నం, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.తిరుపతి, నెల్లూరు, చిత్తూరు, అన్నమయ్య, కడప, నంద్యాల, కర్నూలు, అనంతపురం, సత్యసాయి జిల్లాలతో తిరుపతి ఎకనామిక్ రీజియన్ రూపుదిద్దుకుందని తెలిపారు. ప్రతి ప్రాంతంలోని సహజ వనరులు, పరిశ్రమలకు అనుకూల పరిస్థితులు, మౌలిక సదుపాయాలు, అభివృద్ధి అవకాశాలను పరిగణనలోకి తీసుకుని ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించనున్నట్లు వెల్లడించారు.ప్రాంతాల అభివృద్ధికి దోహదపడే కీలక రంగాలను గుర్తించి, వాటిని సమర్థవంతమైన లాజిస్టిక్ నెట్‌వర్క్‌తో అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. పట్టణాభివృద్ధి, రవాణా, మానవ వనరుల సామర్థ్యాల పెంపుతో సమగ్ర అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి అనుబంధంగా భవిష్యత్ పట్టణాభివృద్ధి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా భూములను గుర్తించి రిజర్వ్ చేయాలని కలెక్టర్‌కు సూచించారు. నివాస, వాణిజ్య, మౌలిక సదుపాయాల అభివృద్ధితో కూడిన సమగ్ర అర్బన్ డెవలప్‌మెంట్ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు.ఆదోని ప్రాంతంలో పరిశ్రమలు, సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ భూములను గుర్తించాలని సూచించారు. పరిశ్రమలకు అవసరమైన నీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ఓర్వకల్లు నోడ్‌లో పరిశ్రమల స్థాపన, డ్రోన్ సిటీ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, ఎంఎస్ఎంఈలు, నీటి పారుదల ప్రాజెక్టులు, పరిశ్రమలకు నీటి సరఫరా తదితర అంశాలపై అధికారులతో చర్చించారు.జిల్లాలో ఏర్పాటు అవుతున్న పరిశ్రమలు, నీటి వసతులు, ఉపాధి అవకాశాలు, అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, ఇండస్ట్రీస్ జీఎం అశోక్ కుమార్, ఏపీఐఐసీ అధికారి సందీప్, ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ విద్యాసాగర్, సీపీఓ భారతి, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ప్రదీప్, డీడీ మైన్స్ నాగిని తదితర అధికారులు పాల్గొన్నారు.

# సర్ కార్యక్రమంపై అప్రమత్తంగా ఉండాలి: మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ



**పత్తికొండ మన జనప్రగతి జూన్ 08:-**స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) కార్యక్రమంలో బూత్ లెవల్ ఏజెంట్లు (బి.ఎల్.ఏ),పార్టీ నాయకులు అప్రమత్తంగా వ్యవహరించి ఓటరు జాబితా రూపకల్పనలో కీలక పాత్ర పోషించాలని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ సూచించారు.ఈ మేరకు పత్తికొండ వైఎస్సార్‌సీపీ క్యాంప్ కార్యాలయంలో పట్టణానికి చెందిన బూత్ లెవల్ ఏజెంట్లు, పార్టీ నాయకులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..సర్ కార్యక్రమంలో భాగంగా నెల రోజుల పాటు గ్రామాలు, పట్టణ వార్డుల్లో ఓటరు జాబితా ప్రక్షాళన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే వైఎస్సార్‌సీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగిపోయే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇతర రాష్ట్రాల్లో జరిగిన పరిణామాలను దృష్టిలో ఉంచుకుని పార్టీ నాయకులు, బీఎల్ఏలు మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు.ప్రతిరోజూ వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు, న్యూట్రల్ ఓటర్ల ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరించాలని, బూత్ లెవల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ సర్వే ప్రక్రియను పర్యవేక్షించాలని కోరారు. ఓటరు తొలగింపుకు సంబంధించిన ప్రతి క్లెయిమ్‌ను క్షుణ్ణంగా పరిశీలించి అర్హుల పేర్లు జాబితాలో కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.బూత్ లెవల్ ఏజెంట్లు చేసే చిన్న పొరపాటు కూడా పార్టీకి నష్టం కలిగించే అవకాశం ఉన్నందున ప్రతి అంశంలో జాగ్రత్తగా వ్యవహరించాలని శ్రీదేవమ్మ పేర్కొన్నారు.ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ, రాష్ట్ర కమిటీ నాయకులు, జిల్లా కమిటీ సభ్యులు, మాజీ వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

మన జనప్రగతి
తెలుగు దినపత్రిక
నిజం మా ధర్మం | వార్త మా వంతు | అభివృద్ధి మా లక్ష్యం
09 - 06 - 2026

# సిద్ధవటం అభివృద్ధికి సహకరిస్తాం

**- తహసీల్దార్‌కు టీడీపీ నాయకుల హామీ**




**సిద్ధవటం మన జనప్రగతి జూన్ 08:**-మండల సర్వతోముఖాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్న టీడీపీ నాయకుల బృందం నూతన తహసీల్దార్ విజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా మండలంలోని ప్రధాన సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించి వాటి పరిష్కారానికి చర్యలు వేగవంతం చేయాలని కోరారు. అభివృద్ధికి తమ పూర్తి సహకారం అందిస్తామని నాయకులు హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటామని ఎక్స్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సయ్యద్ జవహర్ భాషా తెలిపారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లు సంజీవరెడ్డి, గజ్జల బాలిరెడ్డి, సయ్యద్ ఖాజాపిరాన్, బత్తిన వెంకటయ్య, సయ్యద్ నయీమ్, కల్లోజి వినోద్‌కుమార్, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీలో మౌలిక వసతుల కొరత..

**- విషపురుగుల భయంతో నివాసితుల ఆందోళన**





**సిద్ధవటం మన జనప్రగతి జూన్ 08:-** మండలంలోని మాధవరం-1 జగనన్న కాలనీలో మౌలిక వసతుల లేమితో నివాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీ రహదారికి ఇరువైపులా పిచ్చి మొక్కలు, ముళ్లపొదలు పెరిగిపోవడంతో రాత్రి వేళల్లో విషపురుగులు సంచరిస్తున్నాయని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ, రహదారి పక్కన ఉన్న పిచ్చి మొక్కల తొలగింపు అంశాన్ని ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.


# ప్రభుత్వ డీకేటీ స్థలంలో పనులు నిలిపివేత





**సిద్ధవటం మన జనప్రగతి జూన్ 08:-** మండలంలోని శాఖరాజుపల్లి రెవెన్యూ పరిధిలోని ఉప్పరపల్లి గ్రామం సర్వే నంబర్ 4/24/2లో ఉన్న ప్రభుత్వ డీకేటీ 3 సెంట్ల స్థలంలో చేపట్టిన నిర్మాణ పనులను రెవెన్యూ అధికారులు నిలిపివేశారు. స్థానికుల ఫిర్యాదుతో సోమవారం స్థలాన్ని పరిశీలించిన వీఆర్వో హరికృష్ణ, స్థలానికి సంబంధించిన పత్రాలను రెవెన్యూ కార్యాలయానికి సమర్పించాలని సంబంధిత వ్యక్తికి ఆదేశించారు. మండల తహసీల్దార్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు తదుపరి విచారణ పూర్తయ్యే వరకు పనులు నిలిపివేయాలని సూచించినట్లు తెలిపారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# లింగాల ఏ.పీ.జి.బి పై కడప గ్రీవెన్స్ సెల్‌లో గుణకనపల్లి రైతుల ఫిర్యాదు



**లింగాల మన జనప్రగతి జూన్ 08:**మండల పరిధిలోని గుణకనపల్లి గ్రామ అరటి రైతులు సోమవారం కడప కలెక్టరేట్ కార్యాలయంలోని గ్రీవెన్స్ సెల్ కార్యక్రమంలో మండల కేంద్రమైన లింగాలలోని ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ అధికారులపై ఫిర్యాదు చేశారు.వివరాల్లోకి వెళితే గత ఏడాది మే మాసంలో వీచిన రాకాసి గాలులకు గుణకనపల్లి గ్రామంలో భారీగా అరటిపంట నేలకొరిగింది. అప్పట్లో స్థానిక ఉద్యానవన శాఖ అధికారులు నివేదికలు తయారుచేసి జిల్లా కలెక్టర్ కు అందజేయడంతో రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారాన్ని కూడా మంజూరు చేసింది.గతంలో ఏపీజీబీ బ్యాంక్ ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఐఎఫ్ఎస్సి కోడ్ మారడంతో ఆ బ్యాంకులో ఖాతాలు ఉన్న వారికి ఇప్పటికీ గత ఏడాది నష్టపరిహారము అందలేదు. ఈ విషయమై ఉద్యానవన శాఖ అధికారులను అడగగా తాము రైతుల అకౌంట్ నెంబర్లు , బ్యాంకు కోడ్ నెంబరు అందించడం జరిగిందని, నష్టపరిహారం డబ్బులు కూడా అందులో పడ్డాయని తెలిపారు. బ్యాంక్ అధికారుల తప్పిదంతో రైతన్నలు ఇబ్బందులకు గురవుతున్నారు.గత కొన్ని మాసాల క్రితం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ తోపాటు మరికొన్ని బ్యాంకులను కలిపి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు గా ఏర్పాటు చేశారు. దీంతో ఐఎఫ్ఎస్సి కోడ్ నెంబరు మారిపోవడంతో బాధిత రైతుల అందవలసిన నష్టపరిహారము ఇప్పటివరకు అందలేదు. పలుమార్లు లింగాలలోని ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ చుట్టూ తిరుగుతూ అధికారులను ప్రసన్నం చేసుకున్నప్పటికీ రైతులకు ఇప్పటివరకు గత ఏడాదికి సంబంధించిన నష్టపరిహారము అందలేదు. బ్యాంకు వారు తమ తప్పును సరిదిద్దుకొని రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాల్సింది పోయి ఏమి పట్టినట్లు వ్యవహరిస్తున్నారు.దీంతో విసిగి వేసారిన గుణకనపల్లి అరటి పంట నష్టపరిహారం అందని బాధిత రైతులు కడప కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ సెల్ లో సోమవారం(8వతేది) ఈ అంశంపై ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వీలైనంత త్వరగా నష్టపరిహారం సొమ్మును మీ ఖాతాల్లో పడేవిధంగా సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లి చర్యలు చేపడుతామని గ్రీవెన్స్ సెల్ అధికారి రైతులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మునేశ్వర్ రెడ్డి,హర్షవర్ధన్ రెడ్డి,నాగేశ్వర్ రెడ్డి, బెస్త రాజశేఖర్ తో పాటు బాధిత రైతులు పాల్గొన్నారు.

# దేవగిరి బీసీ కాలనీ ప్రజలకు మలేరియాపై అవగాహన



**బొమ్మనహల్ మన జనప్రగతి జూన్ 08:**-మండల పరిధిలో దేవగిరి గ్రామ బీసీ కాలనీ ప్రజలకు మలేరియా వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా ఆరోగ్య కార్యకర్త గోవర్ధన్ మాట్లాడుతూ..ప్రజలకు మలేరియా వ్యాప్తి చెందే కారణాలపై మరియు నివారణ చర్యలపై వివరించారు.మురికి నీటి కుంటలు,పాత టైర్లు, పాడుబడ్డ రోళ్లు,ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు,అలాగే వేపాకు పొగ దోమలకు సెగ,దోమ పుట్టకూడదు, దోమ కుట్టకూడదు,చిన్న దోమ పెద్ద ప్రమాదం,అనే నినాదాలతో ప్రజల్లో చైతన్యం కల్పించారు.రాత్రి సమయంలో తప్పనిసరిగా దోమతెరలు ఉపయోగించాలని, పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం ద్వారా మలేరియాను అరికట్టవచ్చని వివరించారు, మలేరియా రహిత గ్రామం లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,విఆర్ఓ,నాగరాజు రావు,ఆరోగ్య కార్యకర్త గోవర్ధన్, ఆశా కార్యకర్త శ్రావణి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

# వెన్నుపోటుకు రెండేళ్లు.. కూటమి పాలనపై వైసీపీ ధ్వజం




**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జన ప్రగతి జూన్ 08:**-మాజీ ముఖ్యమంత్రి,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ప్రొద్దుటూరు నియోజకవర్గంలో "కూటమి ప్రభుత్వం వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ ఘనంగా నిర్వహించింది.పట్టణంలోని శేగిరెడ్డి కల్యాణమండపంలో మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాజమల్లు శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్, ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాటి అమలు పరిస్థితులపై ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసిందని వైసీపీ నాయకులు విమర్శించారు. సమావేశంలో మాట్లాడిన రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన అనేక హామీలు ఇప్పటికీ అమలు కాలేదని ఆరోపించారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, ఉద్యోగార్థులు ప్రభుత్వంపై ఆశలు పెట్టుకున్నప్పటికీ, వారి అంచనాలను అందుకోలేకపోయిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టకుండా ప్రచార కార్యక్రమాలకే ప్రభుత్వం పరిమితమైందని విమర్శించారు.అలాగే , చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్ చిత్రాలతో ఏర్పాటు చేసిన "ఇచ్చిన హామీల గురించి వినం... చూడం... మాట్లాడం" పోస్టర్ వద్ద నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఫోటోలు దిగుతూ తమ నిరసనను వ్యక్తం చేశారు. జిల్లా వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షుడు పోరెడ్డి నరసింహారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల హామీల అమలుపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలంటే ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని సూచించారు.ఆప్కాబ్ మాజీ పర్సన్ ఇన్‌చార్జి మల్లెల ఝాన్సీ మాట్లాడుతూ మహిళలకు ప్రకటించిన పథకాల అమలులో ప్రభుత్వం వెనుకబడిందని విమర్శించారు. మహిళా సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించిందన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై స్పష్టమైన కార్యాచరణ కనిపించడం లేదని విమర్శించారు. ప్రజల తరఫున వైఎస్సార్‌సీపీ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.వైఎస్సార్‌సీపీ నాయకుడు రాయపురెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని పేర్కొంటూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లెల్ల రాజశేఖర్‌కు ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డు

- **మాదకద్రవ్య రహిత సమాజం కోసం చేసిన సేవలకు గుర్తింపు**



**రాయచోటి స్టాఫ్ రిపోర్టర్ మన జన ప్రగతి జూన్ 08:**-లక్కిరెడ్డిపల్లికి చెందిన జిల్లెల్ల రాజశేఖర్‌కు ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డు లభించింది. విజయవాడలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు టి.డి. జనార్ధన్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డు, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ, ఉమ్మడి కడప జిల్లాలో వైబ్రెంట్స్ ఆఫ్ కలాం సంస్థ వ్యవస్థాపకులు విజయ్ కలాం ఆధ్వర్యంలో నిర్వహించిన "దండి మార్చ్ 2.0" కార్యక్రమంలో తాను చురుకుగా పాల్గొన్నట్లు తెలిపారు. మహాత్మా గాంధీ దండి మార్చ్ స్ఫూర్తితో చేపట్టిన ఈ కార్యక్రమంలో 100 మీటర్ల జాతీయ జెండాతో వేలాది మంది విద్యార్థులతో కలిసి మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించినట్లు చెప్పారు.మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి చేసిన కృషి, యువతలో చైతన్యం కల్పించినందుకు ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థ ఈ అవార్డును ప్రదానం చేసినట్లు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 100 నియోజకవర్గాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు తదితర ఉన్నతాధికారులు పాల్గొనడం విశేషమన్నారు.జాతీయ స్థాయిలో ప్రాముఖ్యత పొందిన ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం గర్వకారణమని రాజశేఖర్ తెలిపారు.

# బీసీల పార్టీ అంటే ఇదేనా..రాజ్యసభ సీట్ల కేటాయింపుపై వడ్డెర సంఘం ఆగ్రహం..!

- **మాటలకు,చేతలకు పొంతన లేదని మండిపడ్డ ఎ.పి వడ్డెర విద్యావంతుల వేదిక నేతలు**



**రాయచోటి స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూన్ 08:**-రాజ్యసభ సీట్ల కేటాయింపులో బీసీలు, మహిళలు, రాయలసీమ ప్రాంతానికి తగిన ప్రాధాన్యం కల్పించలేదని ఎ.పి వడ్డెర విద్యావంతుల వేదిక రాష్ట్ర కన్వీనర్ కె. జీవానందం అన్నారు. శనివారం రాయచోటిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో వేదిక గౌరవ సలహాదారు ఇ. రామారావు, మహిళా విభాగం అధ్యక్షురాలు కె. సంపూర్ణమ్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జీవానందం మాట్లాడుతూ, నాలుగు రాజ్యసభ స్థానాల్లో మహిళలకు ఒక్క అవకాశం కూడా ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. మహిళా సాధికారత గురించి మాట్లాడే రాజకీయ పార్టీలు, కీలక పదవుల కేటాయింపులో మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.అలాగే రాయలసీమ ప్రాంతానికి ఒక్క రాజ్యసభ సీటు కూడా కేటాయించకపోవడం ప్రాంతీయ అసమానతలకు ఉదాహరణగా నిలుస్తోందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.పార్టీల కోసం కష్టపడుతున్న కార్యకర్తలు ఎంతో మంది ఉన్నప్పటికీ, అదే వ్యక్తులకు పదేపదే అవకాశాలు ఇవ్వడం వల్ల కొత్త నాయకత్వం ఎదగకుండా పోతోందని అభిప్రాయపడ్డారు. వడ్డెర, మాదిగ, రజక, కుమ్మరి, యానాది వంటి బహుజన వర్గాల్లో కూడా సమర్థులైన నాయకులు ఉన్నారని తెలిపారు.వడ్డెర సామాజిక వర్గం గత అనేక సంవత్సరాలుగా తమ హక్కుల కోసం పోరాడుతోందని, రాజకీయంగా కూడా తగిన గుర్తింపు ఇవ్వాలని కోరారు. బహుజన వర్గాలను కేవలం ఓటు బ్యాంకుగా కాకుండా, నాయకత్వ స్థాయిలో కూడా ప్రోత్సహించాలని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు.

# ఏఐఎంఎస్ యాప్‌తో రైతులకు ఎరువుల పంపిణీ

- **పంట అవసరానికి అనుగుణంగా డీఏపీ,యూరియా సరఫరా**
- **పారదర్శక విధానంతో ఎరువుల పంపిణీ**
- **మండల వ్యవసాయ అధికారి జిపి ఓబులేసు**



**వేముల మన జనప్రగతి జూన్ 08:** వేముల మండల కేంద్రంలోని స్థానిక ఎరువుల దుకాణంలో సోమవారం మండల వ్యవసాయ అధికారి జీపీ ఓబులేసు ఆధ్వర్యంలో ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారా రైతులకు డీఏపీ, యూరియా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రైతులు సాగు చేస్తున్న పంట వివరాలను యాప్‌లో నమోదు చేసి, అవసరమైన మేరకే ఎరువులు అందించే విధానాన్ని అమలు చేశారు. కార్యక్రమంలో రైతులకు యాప్ వినియోగంపై అవగాహన కల్పిస్తూ, ఎరువుల పంపిణీలో పారదర్శకత తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ఓబులేసు మాట్లాడుతూ.. రైతు సాగు చేస్తున్న పంటకు ఎంత మేర ఎరువులు అవసరమో యాప్ ద్వారా నమోదు కావడంతో అవసరానికి మించిన ఎరువుల వినియోగాన్ని నియంత్రించవచ్చన్నారు. దీంతో రైతులకు సరైన మోతాదులో ఎరువులు అందడమే కాకుండా, ఎరువుల కొరత సమస్య కూడా తగ్గే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ విధానం రైతులకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని తెలిపారు.ఆధార్ ఆధారిత ధృవీకరణతో ఎరువులు పంపిణీ చేయడం వల్ల పారదర్శకత మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో అన్ని వ్యవసాయ సేవలను సాంకేతిక పరిజ్ఞానంతో రైతులకు చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ సురేష్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# హోప్ ఐలాండ్‌ను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి

**• కాకినాడకు ఆదాయం, ఉపాధి, అంతర్జాతీయ ఖ్యాతి తీసుకొచ్చే ప్రాజెక్ట్‌గా తీర్చిదిద్దాలి: పౌర సంక్షేమ సంఘం**



**కాకినాడ మన జనప్రగతి జూన్ 08:**–కాకినాడ తీరానికి 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న హోప్ ఐలాండ్‌ను సమగ్ర ప్రణాళికతో అభివృద్ధి చేస్తే జిల్లా కేంద్రానికి ఆర్థిక, పర్యాటక రంగాల్లో విశేష ప్రయోజనం చేకూరుతుందని పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. గోవా, ఒడిశా చిలికా సరస్సు తరహాలో అభివృద్ధి చేస్తే ప్రతి ఏడాది లక్షలాది మంది పర్యాటకులు సందర్శించే అవకాశం ఉందని తెలిపింది. బోట్ టికెట్లు, ఎంట్రీ ఫీజులు, గైడ్ ఛార్జీల ద్వారా కోట్ల రూపాయల ఆదాయం లభించడంతో పాటు స్థానికంగా వేల మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు కలుగుతాయని వివరించింది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "స్వదేశ్ దర్శన్ 2.0" పథకం ద్వారా హోప్ ఐలాండ్ అభివృద్ధికి రూ.100 కోట్ల వరకు గ్రాంట్ సాధించే అవకాశం ఉందని పేర్కొంది. మడ అడవులు, అరుదైన సముద్ర తాబేళ్లు, పక్షులకు నిలయమైన హోప్ ఐలాండ్‌ను ఎకో–టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేస్తే యునెస్కో బయోస్ఫియర్ రిజర్వ్ గుర్తింపు కూడా పొందే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ బోట్ సర్వీసులు, సురక్షిత జెట్టీ నిర్మాణం, ఏపీ టూరిజం ద్వారా ఆన్‌లైన్ బుకింగ్ సౌకర్యం కల్పించాలని కోరారు. హోప్ ఐలాండ్ అభివృద్ధితో కాకినాడకు ఆదాయం, ఉపాధి అవకాశాలతో పాటు అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు వస్తుందని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్, సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు ప్రభుత్వాలను కోరారు.

# సానా సతీష్ బాబు కార్యాలయంలో అభిమానుల సంబరాలు





**కాకినాడ మన జనప్రగతి జూన్ 08:**–తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, ప్రస్తుత రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు రాజ్యసభ ఎన్నికల నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా కాకినాడలో ఆయన కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున సంబరాలు నిర్వహించారు. సానా సతీష్ బాబుకు మరోసారి రాజ్యసభ సభ్యత్వం దక్కడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున తరలివచ్చిన కార్యకర్తలు కార్యాలయ పరిసరాలను పండుగ వాతావరణాన్ని తలపించేలా సంబరాలు నిర్వహించారు. కొప్పవరం గ్రామంలో గల ఎంపీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరుకుని భారీ ఎత్తున బాణాసంచా కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఒకరికి ఒకరు స్వీట్లు పంచుకుని శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసి సంబరాలను ఉత్సాహంగా జరుపుకున్నారు. తీన్మార్ డప్పుల మోతలతో కార్యాలయ పరిసర ప్రాంతం హోరెత్తింది. పార్టీ జెండాలు చేతబట్టి నినాదాలు చేస్తూ కార్యకర్తలు ఆనందోత్సాహాలతో సందడి చేశారు. సానా సతీష్ బాబు పార్టీకి, ప్రజలకు అందిస్తున్న సేవలకు గుర్తింపుగానే మరోసారి రాజ్యసభకు అవకాశం లభించిందని నాయకులు పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. అరిగెల శ్రీనివాస్, జున్నూరు బాజ్జీ, దుర్గారావు, సిరియాల కొండబాబు, గింజాల శ్రీనివాసరావు, పెద్ద, కోటిపల్లి సతీష్, స్వామి, అజయ్, బండి నరేంద్రకుమార్, ముత్యాల అనిల్‌కుమార్, భద్రరావు, బొబ్బిలి గోవింద్, ,చలపతి, శేషు , దొరబాబు, పాల్గొనగా, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు, కూటమి నాయకులు, అభిమానులు హాజరై వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# అమృతనగర్ లబ్ధిదారులకు మౌలిక వసతులు కల్పించాలి: సీపీఎం ధర్నా



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జన ప్రగతి జూన్ 08:**–అమృతనగర్‌లో స్థలాలు పొందిన 2200 మంది లబ్ధిదారులకు వెంటనే మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రొద్దుటూరు మున్సిపాలిటీ మరియు రూరల్ ప్రాంతాలకు చెందిన పేదలకు 2009, 2018 సంవత్సరాల్లో కలిపి 2200 మందికి ఇంటి స్థలాలు కేటాయించినప్పటికీ, ఇప్పటివరకు విద్యుత్, తాగునీరు, రహదారులు, హౌసింగ్ రుణాలు వంటి కనీస సౌకర్యాలు కల్పించలేదని విమర్శించారు. ప్రొద్దుటూరులోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాలకే పరిమితమవుతున్నారని, పేదల సమస్యలపై స్పందించడం లేదని ఆయన ఆరోపించారు. అమృతనగర్‌లో కొందరు నకిలీ పట్టాలు సృష్టించి, అసలు లబ్ధిదారులను బెదిరిస్తూ స్థలాలను కబ్జా చేసి విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కొంతమంది అధికారులు, సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు అక్రమాలకు సహకరిస్తూ పేదలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే విద్యుత్, మంచినీరు, రహదారులు, హౌసింగ్ రుణాలు అందించాలని, లేకపోతే వచ్చే సోమవారం నుంచి సమస్య పరిష్కారం అయ్యే వరకు ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరవధిక ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు విజయకుమార్ బాబు, ఐద్వా జిల్లా కార్యదర్శి ముంతాజ్ బేగం, డీవైఎఫ్ఐ కార్యదర్శి విశ్వనాథ్, అధ్యక్షుడు మేరీబాబు, ఐద్వా పట్టణ కార్యదర్శి జి. ప్రేమ, అధ్యక్షురాలు విజయకుమారి, రాములమ్మ, భానుమతి, పుష్పలత, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి డేవిడ్, అధ్యక్షుడు శేఖర్‌తో పాటు లబ్ధిదారులు వెంకటేష్, సుబ్బారెడ్డి, పెంచల్‌రెడ్డి, హసీనా, గోవిందమ్మ, సుబ్బరాయుడు, రమణ, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేములలో నేడు మండల సర్వసభ్య సమావేశం

**• ఉదయం 10:30కు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహణ**

**• శాఖల వారీగా పూర్తి నివేదికలు సమర్పించాలన్న ఎంపీపీ గంగాదేవి.**



**వేముల మన జనప్రగతి జూన్ 08:**–వేముల మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నేడు మండల పరిషత్ కార్యాలయం సభాభవనంలో జరగనుంది. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు పూర్తి నివేదికలతో హాజరు కావాలని మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు చల్లా గంగాదేవి వెంకట నారాయణ ఆదేశించారు. మంగళవారం అనగా నేడు ఉదయం 10:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశంలో మండల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, గ్రామాల్లో నెలకొన్న సమస్యలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు. జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా సమావేశానికి హాజరై ప్రజా సమస్యల పరిష్కారంపై తమ అభిప్రాయాలు తెలియజేయాలని కోరారు. అధికారులు సమయానికి హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ సూచించారు. సమావేశం అనంతరం మధ్యాహ్న భోజనాన్ని ఎంపీపీ స్వయంగా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

# పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వం వద్దు: కమిషనర్ ఎన్.వి.వి సత్యనారాయణ



**కాకినాడ మన జనప్రగతి జూన్ 08:**– కాకినాడ నగరాన్ని పరిశు భ్రమై న నగరంగా తీర్చిదిద్దేందుకు నగర పాలక సంస్థ ప్రత్యేక చర్యలు చేపడుతోందని కార్పొరేషన్ కమిషనర్ ఎన్.వి.వి.సత్యనారాయణ తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని, విధుల్లో అలసత్వం ప్రదర్శించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన సిబ్బందిని హెచ్చరించారు. సోమవారం నగరంలోని 12వ శానిటేషన్ సర్కిల్ పరిధిలోని ఎల్విన్‌పేట ప్రాంతంలో కమిషనర్ పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. వీధుల పరిశుభ్రత, చెత్త సేకరణ విధానం, డ్రైనేజీ నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం స్థానిక ప్రజలతో మాట్లాడి శానిటేషన్ సిబ్బంది ప్రతిరోజూ ఇంటింటికీ వచ్చి చెత్త సేకరిస్తున్నారా...లేదా..అనే విషయాన్ని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అలాగే తాగునీటి సరఫరా సక్రమంగా జరుగుతోందా, వీధి దీపాలు సరిగా వెలుగుతున్నాయా, ఇతర పౌర సేవల విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయా అనే అంశాలపై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజలు సూచించిన సమస్యలను వెంటనే పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో కాకినాడ నగరానికి మెరుగైన ర్యాంకు సాధించేందుకు అధికారులు, సిబ్బంది సమిష్టిగా కృషి చేస్తున్నారని తెలిపారు. నగర పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో కీలకమని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ చెత్తను నిర్దేశిత ప్రదేశాల్లో వేయడం, పారిశుద్ధ్య కార్యక్రమాలకు సహకరించడం ద్వారా నగర అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించిన కమిషనర్, విధుల్లో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీచరణ్, డిప్యూటీ ఇంజినీర్ లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ ఇంజినీర్ అర్జున్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ సత్తిబాబు, సచివాలయ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క ఓటరు మ్యాపింగ్ చేయించుకోవాలి

**• స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ శిక్షణ తరగతుల్లో**

**డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పిలుపు**



**రాయచోటి స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూన్ 08:**–ప్రతి ఒక్క ఓటరు తప్పనిసరిగా ఓటర్ మ్యాపింగ్ చేయించుకోవాలని టీడీపీ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సూచించారు. సోమవారం మర్రిచెట్టు వద్ద టీడీపీ మండల అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ మరియు యూనిట్ ఇన్‌చార్జీలు, బూత్ కన్వీనర్లు, బీఎల్ఏలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నియమించిన బీఎల్‌వోలు నిర్వహిస్తున్న ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో ప్రతి ఓటరు పాల్గొనాలని కోరారు. ప్రతి 20 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఈ ప్రక్రియను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, మ్యాపింగ్ చేయించుకోని పక్షంలో ఓటు తొలగిపోయే ప్రమాదం ఉందన్నారు. దొంగ ఓటర్లకు అవకాశం లేకుండా చూడాలని, కొత్త ఓటర్ల నమోదు, డబుల్ ఎంట్రీలు మరియు నకిలీ ఓటర్ల తొలగింపుపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సంబంధిత వివరాలను బీఎల్‌వోల దృష్టికి తీసుకెళ్లాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కోఆర్డినేటర్ హరి యాదవ్, మార్కెట్ యార్డు చైర్మన్ డాక్టర్ షఫీ నాయక్, క్లస్టర్ కన్వీనర్ శంఖారపు జయరాం, సింగిల్ విండో అధ్యక్షుడు బత్తిన దేవేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి, గంగమ్మ ఆలయ చైర్మన్ సూడి వెంకటేశ్వర్లు యాదవ్, దళిత వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్కిరెడ్డిపల్లి ఓబులేసు, ఆరిఫ్, సిద్ధక వెంకటరామిరెడ్డి, బోనాల ధనంజయ, సర్పంచులు లక్ష్మీనారాయణ, కేశవయ్య,జనార్ధన్ రెడ్డి, యాగంటి సుధీర్, మండ్ల రామాంజనేయులు, బాలే పెద్దరెడ్డియ్య యాదవ్, కొత్తపల్లి యోగాంజనేయులు, భాస్కర్ రెడ్డి, మురికినాటి వెంకటరమణ, యోగంజిల్ రెడ్డి, డీలర్ అన్వర్ భాష, ముక్తార్ అహ్మద్, ప్రతాపరెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు పకీరయ్య, ధర్మారెడ్డి, రౌతు శివశంకర్, దండే శ్రీనివాసులు, కావలి ఆంజనేయులు, చింతకుంటపల్లి బాబు, వెంకటనారాయణ, కొండూరు వెంకటరామరాజు, రెడ్డప్పరెడ్డి, కిరణ్, పార్లమెంట్ అధికార ప్రతినిధి రమ్య రాయల్, తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆదిమూలం పూజతో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూమి ఆక్రమణపై రెవెన్యూ విచారణ..

**- ఆక్రమిత స్థలం స్వాధీనానికి చర్యలు**



**సిద్ధవటం మన జనప్రగతి జూన్ 08:**–మండలంలోని రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్లు 986, 995లో ఉన్న వంక పోరంబోకు భూమిని ఆక్రమించి కంచె ఏర్పాటు చేశారంటూ స్థానికులు ఫిర్యాదు చేయడంతో రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టారు. మండల తహసీల్దార్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు పెద్దపల్లి ఇన్‌చార్జి వీఆర్వో కేశవులు స్థలాన్ని పరిశీలించారు. మాధవరం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి సుమారు మూడు సెంట్ల ప్రభుత్వ భూమిని ఆక్రమించి కంచె ఏర్పాటు చేసినట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు తెలిపారు. ఆక్రమణకు పాల్పడిన వ్యక్తికి నోటీసులు జారీ చేసి, ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకునేందుకు చర్యలు తీసుకుంటామని వీఆర్వో వెల్లడించారు.

# నూతన తహసీల్దార్ విజయ్‌కుమార్‌కు ఘన సత్కారం



**సిద్ధవటం మన జనప్రగతి జూన్ 08:**–సిద్ధవటం మండల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన విజయ్‌కుమార్‌ను సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో టీడీపీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ మండలంలోని 18 గ్రామపంచాయతీల పరిధిలో ఉన్న రెవెన్యూ, భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు పలు గ్రామాల్లో విద్యుత్ అంతరాయం

**- నిర్వహణ పనులు,ట్రీ కటింగ్ కారణంగా సరఫరా నిలిపివేత**

**తొండూరు మన జనప్రగతి జూన్ 08:**– మండల పరిధిలోని అగడూరు, మల్లెల ఫీడర్లలో నిర్వహణ పనులు, ట్రీ కటింగ్ కార్యక్రమాలు చేపట్టనున్న నేపథ్యంలో మంగళవారం పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ వి. బాలసంజీవులు తెలిపారు. ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు 11 కేవీ అగడూరు టౌన్ ఫీడర్‌లో ట్రీ కటింగ్ పనులు నిర్వహించనున్నందున అగడూరు, ఇనగలూరు, పాలూరు, యాదవవారిపల్లె గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోనుంది. అలాగే మల్లెల టౌన్ ఫీడర్‌లో లైన్ వర్క్ పనులు ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు చేపట్టనున్నందున మల్లెల గ్రామంలో విద్యుత్ అంతరాయం ఏర్పడనుందని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు, ప్రజలు విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని ఏఈ కోరారు.

# జూన్ 09న రాష్ట్ర ముఖ్యమంత్రి తిరుపతి రాక: జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్



**తిరుపతి మన జనప్రగతి జూన్ 08:**– రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాలో ఒక రోజు పర్యటించనున్న నేపథ్యంలో జూన్ 09 న తిరుపతికి విచ్చేయనున్నారని జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా మంగళవారం ఉ.10.40 గం.లకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుంటారన్నారు. అనంతరం తిరుపతి రూరల్ మండల పరిధిలో గల దామినేడు గ్రామం వద్ద ఉన్న మహీంద్రా షో రూమ్ సమీపంలో ఏర్పాటు చేసిన ఎన్ డి ఏ బహిరంగ సభలో పాల్గొంటారన్నారు. కార్యక్రమం ముగించుకుని మధ్యాహ్నం 2 గం.లకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని హెలికాప్టర్ లో ఉండవల్లి చేరుకుంటారని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఎమ్మార్పీ ధరను చూసి ఎరువులు కొనండి

**- వ్యవసాయ శాఖ జెడిఏ సుబ్రహ్మణ్యేశ్వరరావు**




**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జూన్ 08:-**రైతులు ఎరువులను కొనేటప్పుడు ఎమ్మార్పీ ధరను చూసి కొనుగోలు చేయాలని జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు సుబ్రహ్మణ్యేశ్వర రావు తెలిపారు. మంగళవారం పట్టణంలోని ధరణి క్రాప్ కేర్ ఎరువుల దుకాణంలో ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారా రైతులకు యూరియా మరియు డిఏపి ఎరువులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మరియు ప్రైవేటు డీలర్స్ ద్వారా ప్రారంభించడం జరిగినదని తెలిపారు. పంట వేసిన ప్రతి రైతుకు వారి అర్హతను బట్టి ప్రభుత్వం నిర్ణయించిన మేరకు యూరియా మరియు డిఏపీలను యాప్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుంది అని, పంట వేయని రైతులకు పంపిణీ చేయడం జరగదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడి డి ఏ మాధవి , ఏవో కృష్ణ సుమంత్ రెడ్డి, పులివెందుల టెక్నికల్ ఏవో సునీల్ కుమార్ రెడ్డి, పులివెందుల మండలం వ్యవసాయ అధికారి వి చెన్నారెడ్డి మరియు పులివెందుల వ్యవసాయ విస్తరణ అధికారి భార్గవ్ రెడ్డి పాల్గొన్నారు.

# నేటి నుంచి రాయితీ వేరుశనక్కాయలు పంపిణీ

**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జూన్ 08:-** సబ్సిడీ వేరుశనక్కాయల పంపిణీ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి వి.చెన్నా రెడ్డి తెలిపారు. మండలంలో రైతులు సబ్సిడీ వేరుశనక్కాయల కొరకు మంగళవారం నుంచి రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని ఆయన తెలిపారు. పులివెందుల మండలానికి 120 క్వింటాళ్ల వేరుశనగ కాయలు మంజూరు అయ్యాయని వీటిని 40 శాతం సబ్సిడీతో పంపిణీ చేస్తామని తెలిపారు. క్వింటాలు పూర్తిగా రూ 10200 కాగా సబ్సిడీ రూ 4080 ఫోను రైతు వాటా రూ 6120 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి రైతుకు విస్తీర్ణం ఆధారంగా గరిష్టంగా 90 కిలోల అందిస్తామని తెలిపారు. మండలంలో వేరుశనగ సాగు చేసే రైతులు తమ యొక్క భూమి పాస్ బుక్, ఆధార్ కార్డు మరియు ఫోన్ నెంబర్ తీసుకొని రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ నమోదు ప్రక్రియ పూర్తయిన వెంటనే వేరుశెనక్కాయలు పంపిణీ చేస్తామని తెలిపారు.

# ఓటరు జాబితా సవరణలో ప్రతి బిఎల్ఏ కీలక పాత్ర పోషించాలి

**- ఎన్నికల కమిషన్ ఎస్ఐఆర్ సర్వేపై సమగ్ర అవగాహన అవసరం: మారెడ్డి జోగిరెడ్డి**



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జూన్ 08:-** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నిమిత్తం ఎన్నికల కమిషన్ చేపట్టిన "సర" సర్వేపై ప్రతి నాయకుడు, కార్యకర్త, బూత్ స్థాయి ఏజెంట్లు తప్పనిసరిగా అవగాహనా కలిగి ఉండాలి. అని అన్నారు పులివెందుల టీడీపీ కార్యాలయంలో వేముల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్స్ (బిఎల్ఏ) శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నాను. బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, బిఎల్ఏ ల బాధ్యతలపై కార్యకర్తలకు అవగాహన కల్పించి పార్టీ బలోపేతం చేయడానికి అందరం కలిసి కృషి చేయాలని దిశానిర్దేశం చేసిన లితుంగభద్ర ప్రాజెక్టు హైల్ కెనాల్ చైర్మన్ ,వేముల మండల పరిశీలకుడు మారెడ్డి జోగిరెడ్డి టీడీపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి నియోజకవర్గ పరిధిలోని బూత్ లకు సంబంధించి జూన్ 15 నుంచి జూలై 15 వరకు చేపట్టనున్న ఈ ప్రక్రియలో.. అర్హులైన ఓటర్లను నమోదు చేసి, ప్రతి ఓటరుతో ఫారం-2 సక్రమంగా పూర్తి చేయాలని సూచించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో వేముల మండల ఇంచార్జ్ బ్రహ్మయ్య,శ్రీనాథ్ రెడ్డి, శివరాం రెడ్డి ,భాస్కర్ రెడ్డి ఓబుల్ రెడ్డి యాదవ్ ,రమణారెడ్డి, నాగ భూషణ్ రెడ్డి ,కస్తూరి రామన్న (ఏసు) నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఏపీఎఐఎంఎస్ 2.0పై ఎరువుల డీలర్లకు శిక్షణ

- పారదర్శకతతో ఎరువుల పంపిణీకి చర్యలు
- మండల వ్యవసాయ అధికారి,సాయికుమార్



**బొమ్మనహల్ మన జనప్రగతి జూన్ 08:-**ఎరువుల పంపిణీని మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏపీఎఐఎంఎస్ 2.0 వ్యవస్థపై,బొమ్మనహల్ మండలంలో ఉన్న అన్ని గ్రామాల ఎరువుల డీలర్లకు వెలుగు కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సాయికుమార్,మాట్లాడుతూ..రైతులకు ఎరువుల కేటాయింపు గత ఖరీఫ్ సీజన్‌లో నమోదైన ఈ-పంట వివరాలు మరియు వ్యవసాయ శాస్త్రవేత్తల సిఫార్సుల ఆధారంగా ఏపీఎఐఎంఎస్ 2.0 యాప్ ద్వారా జరుగుతుందని తెలిపారు,పంటల సరళి,అంచనా డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని మండల స్థాయిలో ముందస్తుగా ఎరువుల నిల్వలు ఉంచాలని డీలర్లకు సూచించారు,గతంలో ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు,ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే సంబంధిత డీలర్ల లైసెన్సులు రద్దు చేసే వరకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు,అలాగే ఎరువుల పంపిణీ ప్రక్రియకు ఆటంకం కలిగించేలా తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు,ఖరీఫ్-2025 ఈ-క్రాప్ బుకింగ్ పరిధిలో ఉన్న రైతుల జాబితాను సవరించి పూర్తి వివరాలను రైతుల అవగాహన కోసం ప్రదర్శించనున్నట్లు తెలిపారు,రైతులు సాగు చేసే పంట విస్తీర్ణాన్ని బట్టి ఎంత యూరియా,డీఏపీ అవసరమవుతుందో యాప్ ద్వారా సూచనలు అందుబాటులో ఉంటాయని చెప్పారు,రైతులు తమకు సమీపంలోని గుర్తింపు పొందిన ఎరువుల రిటైలర్ల ద్వారా విడతల వారీగా ఎరువులు కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించినట్లు వెల్లడించారు,మండలంలోని అన్ని ఎరువుల రిటైలర్లు,పీఏసీఎస్‌లను ఏపీఎఐఎంఎస్ 2.0లో నమోదు చేసి సంబంధిత రైతు సేవా కేంద్రాలకు అనుసంధానం చేసినట్లు మండల వ్యవసాయ అధికారి సాయికుమార్ తెలిపారు, అదేవిధంగా ఈ వ్యవస్థ ద్వారా ఎరువుల సరఫరాలో పారదర్శకత పెరిగి రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందుబాటులోకి వస్తాయని మండల వ్యవసాయధికారి సాయికుమార్,తెలియజేశారు.

# కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలి: తహశీల్దార్‌కు రైతు సంఘాల వినతి



**ఉరవకొండ మన జనప్రగతి జూన్ 08:-**ఉరవకొండ నియోజకవర్గంలోని వేలాది మంది కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. సంఘాల ప్రతినిధులు మండల తహశీల్దార్‌ను కలిసి కౌలు రైతుల సమస్యలను వివరించి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ..నియోజకవర్గంలో వేలాది మంది కౌలు రైతులు సాగుపైనే ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. కౌలు రైతులందరికీ ఎలాంటి జాప్యం లేకుండా పంట సాగుదారు హక్కుల కార్డులు (సీసీఆర్సీ కార్డులు) మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు వంటి వ్యవసాయ అవసరాలను సబ్సిడీపై సాధారణ రైతులతో సమానంగా కౌలు రైతులకు కూడా అందించాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త యాప్ విధానం వల్ల రైతులకు అవసరమైన మేర ఎరువుల సరఫరా తగ్గిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. యాప్ నిబంధనలను సడలించి కౌలు రైతులకు పూర్తిస్థాయిలో ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మధుసూదన్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రంగారెడ్డి, కార్యదర్శులు వెంకటేశులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, రైతు సంఘ నాయకులు సీనప్ప, సుంకన్న, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

# మూగ,చెవిటివాడినంటూ మోసం.. అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్.!



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జన ప్రగతి జూన్ 08:-**మూగ, చెవిటివాడినంటూ నకిలీ వైద్య ధ్రువపత్రాలు చూపించి ఇళ్లలోకి ప్రవేశించి చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగను ప్రొద్దుటూరు పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ విషయాన్ని ఏఎస్పీ యు. విభూకృష్ణ సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.తమిళనాడు రాష్ట్రం తిరుపత్తూరు జిల్లా అంబూర్ తాలూకా ఉదయరాజుపాలెం గ్రామానికి చెందిన శివకుమార్ మునియప్పన్ (27)ను వాసవి సర్కిల్ వద్ద అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.నిందితుడు ఫిబ్రవరి 7న ప్రొద్దుటూరు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బంగారు అంగళ్ల బజారులో తిరుగుతూ తాను మూగ, చెవిటివాడినంటూ నకిలీ వైద్య ధ్రువపత్రం చూపించి ప్రజల నుంచి ఆర్థిక సహాయం కోరినట్లు చెప్పారు. ఈ క్రమంలో శంకరయ్య వీధికి చెందిన గంగనపల్లి శివాజీరావు ఇంట్లోకి ప్రవేశించిన నిందితుడు, ఇంటి పరిస్థితిని గమనించి పూజా మందిరంలో ఉంచిన బంగారు రుద్రాక్ష మాల, ఆంజనేయస్వామి డాలర్‌తో కూడిన బంగారు గొలుసు, రెండు బంగారు ఉంగరాలు, రెండు వెండి ఉంగరాలను అపహరించి పరారైనట్లు వివరించారు.బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సీసీటీవీ ఫుటేజ్‌లు,నాట్‌గ్రిడ్ సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా నిందితుడి ఆచూకీ గుర్తించి అరెస్ట్ చేశారు.అతని వద్ద నుంచి 92 గ్రాముల బంగారు ఆభరణాలు, 20 గ్రాముల వెండి ఉంగరాలు, హెచ్‌పీ ల్యాప్‌టాప్, శామ్‌సంగ్ ట్యాబ్, ఐఫోన్‌తో పాటు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఆస్తుల మొత్తం విలువ సుమారు రూ.15 లక్షలు ఉంటుందని ఏఎస్పీ తెలిపారు.ఈ కేసును ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేయడంలో విశేష కృషి చేసిన వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ టి.వి.కొండారెడ్డి,ఎస్ఐలు ఎస్.శ్రీనివాసులు, జి.మధుసూదన్ రెడ్డి, ఏఎస్ఐ శ్రీనివాసులు, సీసీఎస్ సిబ్బంది కె.బాషా, వై.నరసింహనాయుడు, సాయి కిశోర్ తదితరులను జిల్లా ఎస్పీ, ఏఎస్పీ విభూకృష్ణ అభినందించారు.

# ఉరవకొండలో నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాల విక్రయం..

- ఏవీఆర్ స్కూల్ బుక్స్ రూమ్ సీజ్..!
- విద్యార్థి సంఘాల దాడితో వెలుగుచూసిన అక్రమాలు
- ఫీజులు, పుస్తకాల పేరుతో దోపిడీ చేస్తున్నారంటూ ఆరోపణలు




**ఉరవకొండ మన జనప్రగతి జూన్ 08:-**ఉరవకొండలోని ఏవీఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాల విక్రయాలు జరుగుతున్నాయంటూ ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు సోమవారం ఆందోళన చేపట్టారు. విద్యాశాఖ అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించి, అక్రమంగా పుస్తకాలు నిల్వ ఉంచిన గదిని సీజ్ చేయించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి పుస్తకాల పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదుల మేరకు సంఘాల నాయకులు పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలోనే పుస్తకాల విక్రయాలు జరుగుతున్నట్లు గుర్తించి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న విద్యాశాఖ అధికారులు అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించి పుస్తకాల గదిని సీజ్ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, విద్యాశాఖ నిబంధనలను ఉల్లంఘిస్తూ యాజమాన్యం ఫీజులు, పుస్తకాల పేరుతో తల్లిదండ్రులపై అధిక భారం మోపుతోందని ఆరోపించారు. పాఠశాలలో కనీస వసతులు లేకపోవడం, ప్రహరీ గోడ, క్రీడా మైదానం లేకపోవడం విద్యార్థుల భద్రతకు ముప్పుగా మారిందన్నారు. ఉపాధ్యాయులకు పీఎఫ్ అమలు చేయకపోవడం, సెలవుల్లో జీతాలు చెల్లించకపోవడం వంటి అంశాలపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టాలని, నిబంధనలు అతిక్రమించే పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం. హిరణ్య, ఎంఆర్‌సీఎస్ జిల్లా అధ్యక్షుడు బండారి పృథ్వీరాజ్, ఇతర విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నేడు జరిగే రాస్తారోకోను జయప్రదం చేయండి

- సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గం కార్యదర్శి జ్యోతి చిన్నయ్య




**చిట్వేలి మన జనప్రగతి జూన్ 08:-**యుద్ధం సాకు చూపి భారత దేశంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు కేంద్ర ప్రభుత్వం పెంచి వేస్తున్నదని సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గం కార్యదర్శి జ్యోతి చిన్నయ్య ఆరోపించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని కోరుతూ 9వ తేదీ రాస్తారోకోని జయప్రదం చేయాలని కరపత్రాలు పంచారు. సోమవారం చిట్వేలి లో ఆటో డ్రైవర్లకు, జీప్ డ్రైవర్లకు కరపత్రాలు పంచుతూ సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల ఎన్నికల ముందు కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచమని ఆరోజు మాట చెప్పి ఈరోజు మాట తప్పి ఎన్నికల అనంతరం పశ్చిమాసియా దేశాల యుద్ధాలను కారణంగా చూపి పది రోజుల్లో నాలుగు సార్లు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు కేంద్ర ప్రభుత్వం పెంచారు అన్నారు. ప్రపంచవ్యాప్తంగా క్రూడ్ ఆయిల్ ధరలు అనేకసార్లు తగ్గినప్పటికీ కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు ఎందుకు తగ్గించ లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరిగినప్పుడు పన్నులు తగ్గించవలసి ఉన్నప్పటికీ ఎందుకు తగ్గించడం లేదని ఆరోపించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి ప్రజలపై ఆర్థిక భారాలు వేసిందని ఆరోపించారు. ఇది చాలాదన్నట్లుగా వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను ఒకేసారి 950 రూపాయలు పెంచి చిన్న చిన్న హోటల్స్, స్వయం ఉపాధి పొందే వారిపై తీవ్రమైన ఆర్థిక భారాన్ని వేసిందని ఆరోపించారు. గతంలో రెండుసార్లు వంట గ్యాస్ ధరను పెంచడమే కాకుండా మరోసారి వంటగ్యాస్ ధరను పెంచడం వలన ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచడం వలన రవాణా చార్జీలు పెరిగి నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయని విమర్శించారు. క్రూడ్ ఆయిల్ ధర పెరగడం వలన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచుతున్నామన్న కేంద్ర ప్రభుత్వం వాటిపై విధిస్తున్న పన్నును తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. పెంచిన ధరలకు వ్యతిరేకంగా ఈ నెల 9వ తేదీన ఉదయం 10 గంటలకు చిట్వేలి మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ దగ్గర సిపిఐ. సిపిఎం. సిపిఐ ఎంఎల్. వామపక్ష పార్టీలు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి చిట్వేల్ మండలంలో ఉన్న ప్రజలు, రైతులు, ఆటో డ్రైవర్లు, జీప్ డ్రైవర్లు, లారీ ఓనర్లు వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేసి ప్రజలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ రైల్వే కోడూరు ఏరియా కార్యదర్శి కటారి గోపాల్, సిపిఐ చిట్వేలి మండల నాయకులు తిప్పన ప్రసాద్, డిహెచ్పిఎస్ మండల కార్యదర్శి సిద్ధారపు రవి, సామా గంగయ్య, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# ప్రజలకు రాజ్యాంగం, ఆర్‌టీఐపై అవగాహన కల్పన

**మార్కాపురం,మన జనప్రగతి జూన్ 08:**మార్కాపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) వద్ద ప్రజలకు అవగాహన కల్పించేందుకు లీగల్ అవేర్నెస్ వాచ్ ఆధ్వర్యంలో పుస్తకాల స్టాల్ ఏర్పాటు చేశారు.ఈ స్టాల్‌లో భారత రాజ్యాంగం మినీ పుస్తకాలు, సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ)కు సంబంధించిన పుస్తకాలను ప్రజలకు అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు నటుకుల శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజ్యాంగం, పౌరుల హక్కులు, విధులు, సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు తమ సంస్థ కృషి చేస్తోందన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 51(ఏ)లో పేర్కొన్న పౌర బాధ్యతలపై కూడా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.యువ న్యాయవాది పిన్నిక నాగార్జున ప్రసాద్ (పీఎన్‌పీ) యాదవ్ మాట్లాడుతూ గ్రామసభల ప్రాధాన్యత, పౌర సేవా హక్కులు, వివిధ ప్రభుత్వ మరియు చట్టబద్ధ సంస్థలకు ఫిర్యాదులు చేసుకునే విధానాలపై ప్రజలకు సహకారం అందించడం తమ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో పి.ఎల్.పి. యాదవ్, ఇల్లూరి రంగస్వామి గౌడ్, ఎం. చెంచయ్య, పిన్నిక చక్రపాణి యాదవ్, గాలయ్య, అజయ్ కుమార్ యాదవ్, శ్రీనివాస్ వాల్మీకి పాల్గొన్నారు.



మన జనప్రగతి
తెలుగు దినపత్రిక
నిజం మా ధర్మం | వార్త మా వంతు | అభివృద్ధి మా లక్ష్యం
09 - 06 - 2026

# అర్జీల పట్ల బాధ్యతాయుతంగా స్పందించాలి

## - అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించండి:జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప మన జనప్రగతి జూన్ 08:-** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా అందిన అర్జీల పట్ల బాధ్యతాయుతంగా స్పందిస్తూ.. అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల అధికారులను ఆదేశించారుసోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్ సమావేశపు హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ముఖ్య అతిథిగా హాజరై ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తోందన్నారు.ఈ వేదిక ద్వారా అందే అర్జీల పరిష్కారం లో అధికారులు అలసత్వం వీడి ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని, అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలనన్నారు. ముఖ్యంగా వేసవిలో ప్రజల వ్యయ ప్రయాసలను దృష్టిలో ఉంచుకుని క్షేత్ర స్థాయిలోనే ప్రజల సమస్యలను స్థానికంగానే గుర్తించి మండల స్థాయిలోనే పరిష్కరించేలా జిల్లా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రెవెన్యూ క్లినిక్ ల ద్వారా భూ సంబంధిత సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలని, జిల్లా అధికారులకు అందిన అర్జీలను పరిష్కరించేందుకు సమయం కేటాయించి సమీక్ష చేయాలన్నారు.. అలాగే అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ లేకుండా చూడాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ శివరామిరెడ్డి, జడ్పి సిఇఓ సుబ్రమణ్యం, డిఆర్డిఏ పిడి జి.రాజ్యలక్ష్మి,ఇన్చార్జి డిపిఓ వెంకటసుబ్బయ్య, ఎంప్లాయిమెంట్ అధికారి సురేష్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ అర్జీలను గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**మదనపల్లి, మన జనప్రగతి జూన్ 08 :-** పి జి ఆర్ ఎస్ అర్జీలనుగడువులోగా నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులకు ఆదేశించారు.మదనపల్లి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అర్జీలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ తోపాటు.. జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, డిఆర్ఓ చంద్రశేఖర్ రెడ్డి,మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా, నాణ్యతగా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఎలాంటి పెండింగ్ లేకుండా అర్జీలను ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. బియాండ్ ఎస్ఎల్ఏ పరిధిలోకి అర్జీలు వెళ్లకుండా నిర్దేశిత గడువులోపు అత్యంత నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో వివిధ రకాల సమస్యలపై మొత్తంగా 326 అర్జీలను దరఖాస్తుదారులు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ గేమ్‌లకు ప్రత్యామ్నాయం గ్రామీణ సంప్రదాయ, సాంస్కృతిక అలవాట్లు: సీఐ శ్రీరామ్




**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జూన్ 08:-** పట్టణంలోని శిల్పారామంలో శ్రీ రాజా కళా నిలయం ఆర్ట్స్ & డాన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి స్పెషల్ క్యాంపు ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. నెల రోజులపాటు నిర్వహించిన ఈ శిక్షణా శిబిరంలో పాల్గొన్న చిన్నారులు నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, జానపద కళారూపాలతో ప్రేక్షకులను అలరించారు. కార్యక్రమానికి పట్టణ సీఐ శ్రీరామ్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో శిల్పారామం పరిపాలనా అధికారి విశ్వనాథ్ రెడ్డి, డాన్స్ మాస్టర్లు రాజా, రాజేష్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెల రోజుల వ్యవధిలోనే చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని వేదికపై ఆత్మవిశ్వాసంతో ప్రదర్శనలు ఇచ్చే స్థాయికి తీసుకువచ్చిన డాన్స్ మాస్టర్లు రాజా, రాజేష్‌లను అతిథులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా సీఐ శ్రీరామ్ మాట్లాడుతూ ప్రస్తుతం పిల్లలు ఎక్కువ సమయం మొబైల్ ఫోన్లు, వీడియో గేమ్‌లకే పరిమితమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి పరిస్థితుల్లో గ్రామీణ సంప్రదాయాలు, జానపద కళలు, సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లలను సృజనాత్మక దిశగా నడిపిస్తాయని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు చిన్నారుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే కాకుండా శారీరక, మానసిక ధృడత్వాన్ని కూడా పెంచుతాయని పేర్కొన్నారు.శిల్పారామం పరిపాలనా అధికారి విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ కళలు మన సంస్కృతికి ప్రతిబింబమని, చిన్నప్పటి నుంచే పిల్లలకు కళలపై అవగాహన కల్పించడం ద్వారా వారి భవిష్యత్తు మరింత మెరుగ్గా ఉంటుందని తెలిపారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను విద్యతో పాటు కళలు, క్రీడల వైపు ప్రోత్సహించాలని సూచించారు.స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ నేటి తరం చిన్నారులు మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా, వీడియో గేమ్‌లకు ఎక్కువగా అలవాటు పడుతున్న నేపథ్యంలో ఇలాంటి సాంస్కృతిక శిక్షణా శిబిరాలు ఎంతో అవసరమని అన్నారు. కళలు, సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందించడమే కాకుండా, సమాజం పట్ల బాధ్యత, పెద్దల పట్ల గౌరవం, భారతీయ సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహనను పెంచుతాయని పేర్కొన్నారు. పిల్లల సమగ్ర అభివృద్ధికి విద్యతో పాటు కళలు, క్రీడలు కూడా సమానంగా అవసరమని తెలిపారు. చిన్నారులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి వారికి మంచి భవిష్యత్తును అందించేందుకు తల్లిదండ్రులు నిరంతరం ప్రోత్సహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించి చిన్నారులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు స్నేహిత అమృత హస్తం సేవాసమితి తరపున సహకారం అందిస్తామని చెప్పారు.డాన్స్ మాస్టర్ రాజా మాట్లాడుతూ వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా చిన్నారులకు నృత్యం, యోగా, వ్యక్తిత్వ వికాసం, సాంస్కృతిక అంశాలపై శిక్షణ అందించినట్లు తెలిపారు. పిల్లలలో ఉన్న ప్రతిభను గుర్తించి మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని చెప్పారు.కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారుల తల్లిదండ్రులు నిర్వాహకులను అభినందించారు. చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు, జానపద కళారూపాలు, దేశభక్తి గీతాలపై చేసిన ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముగింపు వేడుకలు శిల్పారామం ప్రాంగణంలో జనసందోహం మధ్య ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి.

# ఒక్కొక్క వార్డు నుండి 300 మందికి ఏమాత్రం తగ్గకుండా జనాన్ని తరలించాలి: మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ



**తిరుపతి మన జనప్రగతి మే 08:-** కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన విజయోత్సవ సభకు తిరుపతి నగరంలోని ఒక్కొక్క వార్డు నుండి 300 మంది కార్యకర్తలకు ఏమాత్రం తగ్గకుండా జన సమీకరణ చేయాలని నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ నేతలకు ఆదేశించారు. సోమవారం తిరుపతి కోపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పులిగోరు మురళీ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మూడవ క్లస్టర్ లోని వార్డు అధ్యక్షులు, కో యూనిట్ ఇన్చార్జిలు, కమిటీ నాయకులతో సుగుణమ్మ పులిగోరు నాగరత్నమ్మ నిలయంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తిరుపతి నగరంలోని 50 డివిజన్ల పరిధిలో ఒక్కొక్క డివిజన్ నుంచి 300 కు ఏ మాత్రం పార్టీ కార్యకర్తలు తగ్గకుండా రెండేళ్ల పాలన సక్సెస్ సభకు తరలించాలని చెప్పారు. డివిజన్లో వారీగా సభాస్థలికి జనాలను తరలించేందుకు ఆటోలను ఏర్పాటు చేయాలని స్థానిక నేతలకు సూచించారు. పులిగోరు మురళీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రములో రెండేళ్ల పాలనలో ఇచ్చిన హామీలు అన్నిటిని నెరవేర్చి ప్రజా ప్రభుత్వంగా ప్రజల ఆశీర్వాదములు ఉన్నాయన్నాయన్నారు. మేనిఫెస్టోలో చెప్పిన విధంగా హామీలన్నిటిని నెరవేర్చడం జరిగిందని, రాబోయే మూడేళ్ల కాలంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెంది దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, యువ నాయకులు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ల నేతృత్వంలో తయారు కాబోతోందని పులిగోరు మురళి కృష్ణారెడ్డి చెప్పారు. ఈ సమావేశంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కంకణాల రజనీకాంత్ నాయుడు, పార్టీ నాయకులు హేమంత్ కుమార్ యాదవ్, దొడ్డారెడ్డి రామకృష్ణారెడ్డి, భరణి యాదవ్, రామదాసు ముని రామయ్య, ఆరో వార్డు అధ్యక్షులు గంజి సుధాకర్ రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ ఎస్ వి ఎం వెంకటేష్, 11వ డివిజన్ ఇంచార్జ్ పవన్ శరత్ చౌదరి, 11, 27, 32 డివిజన్ల టీడీపీ అధ్యక్షులు భాస్కర్, దేవా చారి, నాగ ప్రతాప్ మునిరాజా మునిశేఖర్ రాయల్, నాయకులు పాల్గొన్నారు.


# రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనకు విస్తృత ఏర్పాట్లు పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ డా ఎస్



**తిరుపతి మన జనప్రగతి జూన్ 08:-** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 9వ తేదీన తిరుపతి జిల్లా పర్యటన సందర్భంగా ఏర్పాట్లను పగడ్బందీగా చేపట్టాలనీ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు.సోమవారం ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా స్థానిక దామినేడు వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ముఖ్యమంత్రి హాజరుకానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ జిల్లా ఎస్ పి ఎల్ .సుబ్బారాయుడు, జాయింట్ కలెక్టర్ గోవిందరావు, చంద్రగిరి, తిరుపతి ఎమ్మెల్యేలు పులివర్తి నాని, ఆరని శ్రీనివాసులు, టిటిడి బోర్డు మెంబర్ పనబాక లక్ష్మి, తిరుపతి ఎం ఎల్ ఏ ఆరని శ్రీనివాసులు, శాప్ చైర్మన్ రవి నాయుడులతో కలిసి పరిశీలించారు. విధులు కేటాయించిన అధికారులు బాధ్యతగా నిర్వహించాలని, ఎలాంటి లోటు పాట్లు లేకుండా భద్రత ఏర్పాట్లు ఉండాలని తెలిపారు. పర్యటన సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్య సేవలు, అత్యవసర సదుపాయాలు, భద్రతా చర్యలు మరియు ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ , ప్రజాప్రతినిధులు, పోలీసు, రెవెన్యూ మరియు ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# వార్తా కథనంగా ఇలా రూపొందించవచ్చు

**● యోగాంధ్రతో ఆరోగ్య విప్లవం ● జిల్లావ్యాప్తంగా యోగాంధ్ర పక్షోత్సవాల సందడి**




**కడప అర్బన్ మన జనప్రగతి జూన్ 08:-** శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, సంపూర్ణ ఆరోగ్యానికి యోగా అద్భుతమైన మార్గమని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'యోగాంధ్ర క్యాంపెయిన్-2026' కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేసేందుకు విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణలో యోగా కీలక పాత్ర పోషిస్తోందని, ప్రస్తుత వేగవంతమైన జీవనశైలిలో ఒత్తిడి, ఆందోళన, మధుమేహం, రక్తపోటు వంటి సమస్యలకు యోగా సమర్థవంతమైన పరిష్కారమని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు యోగాభ్యాసంలో భాగస్వామ్యం కావాలనే లక్ష్యంతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు వెల్లడించారు. యోగాంధ్ర క్యాంపెయిన్‌లో భాగంగా జూన్ 10న కడప రాజారెడ్డి స్టేడియంలో ఫ్యామిలీ యోగా, జూన్ 16న గండికోటలో ప్రత్యేక యోగా ప్రదర్శన, జూన్ 21న రాజారెడ్డి స్టేడియంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రధాన వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు.కార్యక్రమాల సమర్థ నిర్వహణ కోసం జిల్లా, మండల, గ్రామ/వార్డు స్థాయిల్లో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పోలీసు, విద్య, వైద్య ఆరోగ్య, క్రీడలు, పంచాయతీరాజ్, మహిళా సంక్షేమం తదితర శాఖల అధికారులు ఈ కమిటీల్లో సభ్యులుగా ఉంటారని వివరించారు.యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాదని, శరీరం-మనస్సు-ఆత్మ మధ్య సమతుల్యతను నెలకొల్పే భారతీయ ఋషుల అమూల్య ఆరోగ్య సంపద అని కలెక్టర్ పేర్కొన్నారు. యోగాభ్యాసం ద్వారా రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు మానసిక ఒత్తిడి తగ్గి, గుండె ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు.యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా సోలో యోగా, ప్రాణాయామం, గ్రూప్ యోగా, యోగా క్విజ్, స్లోగన్, వ్యాసరచన పోటీలను నిర్వహించనున్నట్లు చెప్పారు. విద్యార్థులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.అలాగే యోగాంధ్ర కార్యక్రమాల్లో పాల్గొనే ప్రతి ఒక్కరూ IDY (ఇంటర్నేషనల్ డే ఆఫ్ యోగా) యాప్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. యోగాను ఒక్కరోజు కార్యక్రమంగా కాకుండా ప్రతి కుటుంబం దైనందిన జీవితంలో భాగంగా మార్చుకోవాలని, "ప్రతి ఇంట్లో యోగా ప్రతి మనిషికి ఆరోగ్యం" లక్ష్యంతో యోగాంధ్ర క్యాంపెయిన్‌ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

# కూడళ్ళు, డివైడర్లను పరిశుభ్రంగా ఉంచండి

## - కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి



**తిరుపతి మన జనప్రగతి జూన్ 08:-** నగరంలోని ప్రధాన కూడళు ్ళ, డివైడర్ల వద్ద చెత్తచెదారం తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా సోమవారం ఉదయం నగరంలోని ఆర్టీసీ బస్టాండ్, గాంధీ విగ్రహం తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. ప్రధాన కూడళ్ళు, డివైడర్ల మధ్య పిచ్చి మొక్కలు, చెత్తచెదారం ఎక్కువగా ఉందన్నారు. నగరంలోని అన్ని ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రంగా ఉంచాలని తెలిపారు. అలాగే ఎండిపోయిన మొక్కలను తొలగించి, ఖాళీగా ఉన్న ప్రాంతాల్లో కొత్త మొక్కలు నాటి సంరక్షించాలని ఉద్యానవన శాఖ అధికారికి సూచించారు. రోడ్లపైన ఉన్న చెత్త ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. కాలువల్లో చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, కాలువల్లో చెత్త తొలగించాలని సూచించారు. ప్రకాశం పార్కు వెనుక వేస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యతతో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. శానిటరీ సూపర్ వైజర్ సుమతి, పారిశుధ్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నగరపాలక సంస్థకు 31 వినతులు

## - ఇంచార్జి కమిషనర్ శారదా దేవి



**తిరుపతి టౌన్ మన జనప్రగతి జూన్ 08:-** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 31 వినతులు వచ్చాయని కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయంకు నేరుగా వచ్చి 21 మంది వినతులు సమర్పించగా, 10 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా రాయల్ నగర్ లోని మా ఇంటి వద్ద ఉన్న చెట్టు వలన ఇబ్బంది గా ఉంది పరిష్కరిష్కరించాలని, వరదరాజ నగర్ లోని విశ్వం స్కూల్ ఉన్న రోడ్డు సగం నిర్మాణం చేసి ఆపారు పూర్తి చేయాలని, సంజయ్ గాంధీ కాలనీ లో స్థలం ఆక్రమించి కాంటీన్, కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేస్తున్నారు తగు చర్యలు తీసుకోవాలని, జూ పార్క్ రోడ్డు నందు తొలగించిన తోపుడు బండ్లు ఇప్పించాలని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, లక్ష్మీపురం కూడలి వద్దు రోడ్డు సమస్య పరిష్కరించాలని, రైతు బజార్, సుందరయ్య నగర్ దోభి కాలనీ, మధురనగర్ అక్కగార్ల గుడి వద్ద భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, సెక్రటరీ శ్రీవిద్య, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, తదితరులు ఉన్నారు.

# ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

## - ఈ నెల 9 నుండి 15 రోజుల వరకు దరఖాస్తుల స్వీకరణ

**కడప అర్బన్ మన జనప్రగతి జూన్ 08:-** వైఎస్ఆర్ కడప జిల్లా పరిపాలనలో కీలకమైన ఈ-గవర్నెన్స్ సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కడప జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు పులివెందుల రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఖాళీగా ఉన్న రెండు పోస్టులను కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు.భర్తీ చేయనున్న పోస్టుల్లో జిల్లా కలెక్టర్ కార్యాలయం, కడపలో ఒక ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ పోస్టు, పులివెందుల రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఒక ఈ-డివిజనల్ మేనేజర్ పోస్టు ఉన్నాయి.ఈ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ 2026 జూన్ 9వ తేదీ నుండి 15 రోజుల పాటు, ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను జిల్లా కలెక్టర్ కార్యాలయం, కడపలో నేరుగా సమర్పించాల్సి ఉంటుందన్నారు.అర్హతలు, వయోపరిమితి, ఎంపిక విధానం, సేవా నిబంధనలు, దరఖాస్తు నమూనా తదితర పూర్తి వివరాలను జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో పరిశీలించవచ్చని తెలిపారు. ఆసక్తి మరియు అర్హత కలిగిన అభ్యర్థులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సూచించారు.

మన జనప్రగతి
తెలుగు దినపత్రిక
నిజం మా ధర్మం | వార్త మా వంతు | అభివృద్ధి మా లక్ష్యం
09 - 06 - 2026

# లింగాల మండలంలో మద్యం మాఫియా హల్‌చల్..!

**● 19 గ్రామ పంచాయతీల్లో అక్రమ దందా ● నెలసరి మామూళ్ల ఆరోపణలు వెల్లువ ● ఎక్సైజ్ శాఖ పనితీరుపై తీవ్ర విమర్శలు ● తూతూమంత్రంగా కేసులతో సరిపెడుతున్న అధికారులు**



**లింగాల మన జనప్రగతి జూన్ 08:-**లింగాల మండల పరిధిలో గ్రామాల వారీగా మద్యం బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని నెలలుగా గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు పెరగడంతో మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు హెచ్చరిస్తున్నప్పటికీ, స్థానిక అధికారులు మాత్రం ఈ వ్యవహారంపై చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.మండలంలోని 19 గ్రామ పంచాయతీల పరిధిలో సుమారు 40 నుంచి 50 వరకు బెల్ట్ షాపులు కొనసాగుతున్నట్లు సమాచారం. ఒక్కో బెల్ట్ షాపు నుంచి నెలకు వేల రూపాయల మేర మామూళ్లు వసూలు అవుతున్నాయని, మొత్తం మీద లక్ష రూపాయల వరకు సంబంధిత అధికారులకు చేరుతున్నాయని కొందరు బెల్ట్ షాపుల నిర్వాహకులే బాహాటంగా చెబుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.గ్రామాల్లో బెల్ట్ షాపుల కారణంగా అసాంఘిక కార్యకలాపాలు పెరిగే అవకాశముందని, యువత మద్యం బారిన పడుతోందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం బెల్ట్ షాపుల నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ, స్థానిక స్థాయిలో మాత్రం ఆ ఆదేశాలు అమలులో కనిపించడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంతోనే బెల్ట్ షాపులు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. **తూతూమంత్రంగా దాడులు..** గతంలో కల్తీ మద్యం ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నేపథ్యంలో ప్రభుత్వం కల్తీ మద్యం నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించింది. అయినప్పటికీ స్థానిక ఎక్సైజ్ అధికారులు అప్పుడప్పుడు దాడులు నిర్వహించి కొన్ని మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేయడానికే పరిమితమవుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.అధిక ఆదాయం ఆశతో కొందరు గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించడమే కాకుండా, కల్తీ మద్యం కూడా విక్రయిస్తున్నట్లు సమాచారం. దీంతో మద్యం సేవించే వారి ఆరోగ్యం దెబ్బతింటోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం వెనుక మామూళ్ల వ్యవహారమే కారణమన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.మండల పరిధిలో జోరుగా సాగుతున్న బెల్ట్ షాపులు, కల్తీ మద్యం వ్యాపారంపై జిల్లా ఎక్సైజ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందేనని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# జాబ్ క్యాలెండర్ పేరిట నిరుద్యోగులను మోసం చేసింది వైసీపీ: గాజుల ఖాదర్ బాషా

**● డీఎస్సీ నిర్వహణ,ఉద్యోగాల భర్తీ కూటమి ప్రభుత్వ ఘనత అని వ్యాఖ్య**



**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి జూన్ 08:-**జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గాజుల ఖాదర్ బాషా విమర్శించారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి ఉద్యోగాల భర్తీ చేయకుండా కేవలం నూతన సంవత్సర క్యాలెండర్లను మాత్రమే విడుదల చేశారని ఆయన ఎద్దేవా చేశారు.సోమవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, డీఎస్సీ అంశంపై వైసీపీ నాయకులు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీ నిర్వహించి 16,347 పోస్టులను భర్తీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. అలాగే జాబ్ క్యాలెండర్ ద్వారా వేలాది ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కీలక పాత్ర పోషించారని తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వంలో ప్రభుత్వ కళాశాలల అధ్యాపకులను ఇబ్బందులకు గురిచేసి విద్యా వ్యవస్థను దెబ్బతీశారని ఆరోపించారు. ప్రస్తుతం ప్రభుత్వ కళాశాలలు మంచి ఫలితాలు సాధిస్తున్నాయంటే దానికి మంత్రి నారా లోకేష్ కృషే కారణమన్నారు.రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ పరిశ్రమలను తీసుకురావడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అనేక పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయాయని విమర్శించారు. ప్రజల కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తుంటే వైసీపీ నేతలు విమర్శలు చేయడం సరికాదని, రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని గాజుల ఖాదర్ బాషా సూచించారు.

# యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యం



**ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి 'యోగాంధ్ర-2026' వేదిక**


**మదనపల్లిలో వేలాదిమందితో ఘనంగా సామూహిక యోగా కార్యక్రమం: జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**



**మదనపల్లి మన జనప్రగతి జూన్ 08:-** యోగాను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా అత్యంత ప్రభావవంతమైన సాధనమని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు.అంతర్జాతీయ 12వ యోగా దినోత్సవం2026 సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "యోగాంధ్ర-2026"కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం మదనపల్లి ఆర్టీసీ డిపో1 సమీపంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ మైదానంలో నిర్వహించిన సామూహిక యోగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి తదితర అధికారులు పాల్గొన్నారు.జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన అధికారులు, యోగా శిక్షకుల మార్గదర్శకత్వంలో యోగాసనాలు చేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో విద్యార్థులు, అంగన్వాడీ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, యోగా అభ్యాసకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...యోగాంధ్ర-2026 ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం దిశగా జిల్లా ముందడుగు వేస్తోందన్నారు. యోగా పట్ల ప్రజల్లో పెరుగుతున్న చైతన్యం సంతోషకరమని అన్నారు. తెల్లవారుజామునే పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరుకావడం యోగాపై వారి ఆసక్తి, అంకితభావానికి నిదర్శనమని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం యోగాను ప్రజల జీవనశైలిలో భాగం చేయాలనే సంకల్పంతో "యోగాంధ్ర" కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. యోగా ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, భావోద్వేగ సమతుల్యత కూడా సాధ్యమవుతుందని చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా రెండు వారాలపాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ యోగా సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నట్లు వెల్లడించారు. జిల్లాకు కేటాయించిన ప్రత్యేక థీమ్‌కు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో జూన్ 11న హార్సీ హిల్స్ మరియు 14న బోయకొండలో కూడా యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.యోగాను కేవలం యోగా దినోత్సవానికే పరిమితం చేయకుండా ప్రతిరోజూ ఆచరించే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడీ కార్యకర్తలు యోగా ప్రాధాన్యతను ప్రజలకు వివరించి ఆరోగ్య చైతన్యాన్ని మరింత విస్తరించాలని కోరారు.జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. అందుకే యోగాను ఒక రోజు కార్యక్రమంగా కాకుండా ప్రజల దైనందిన జీవనశైలిలో భాగం చేసే దిశగా రాష్ట్రవ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలు చేపట్టిందన్నారు.అంగన్వాడీ సిబ్బంది, ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలు యోగా సందేశాన్ని ప్రతి ఇంటికీ చేర్చాలని, విద్యార్థుల్లో చిన్న వయస్సు నుంచే ఆరోగ్యకరమైన అలవాట్లు పెంపొందించేలా కృషి చేయాలని సూచించారు. నేటి పిల్లలే దేశ భవిష్యత్తని, ఆరోగ్యవంతమైన తరం దేశ అభివృద్ధికి బలమైన పునాది అవుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా యోగా శిక్షకుడు పాల్ బ్రహ్మకుమార్ పాల్గొన్న వారితో వివిధ యోగాసనాలు చేయించి వాటి ప్రయోజనాలను వివరించారు.కార్యక్రమానికి హాజరైన ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు తదితర సౌకర్యాలను అధికారులు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డీఆర్ఓ చంద్రశేఖర్ రెడ్డి, ఐసీడీఎస్ పీడీ హైమావతి, డ్వామా పీడీ వెంకటరత్నం, డీపీఓ రాధమ్మ, డీఆర్డీఏ పీడీ నాగేశ్వరరావు, డీఎల్డీఓ లక్ష్మీపతి, డీఎంహెచ్‌వో లక్ష్మీనరసయ్య, మున్సిపల్ కమిషనర్ ప్రమీల, జిల్లా పర్యాటక అధికారి నాగభూషణం, తహసీల్దార్ మాధవి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఐసీడీఎస్ సిబ్బంది, విద్యార్థులు, యోగా అభ్యాసకులు, వివిధ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల పంపిణీలో అక్రమాలను సహించం..!

**● ఏపీ ఎయిమ్స్ యాప్ ద్వారా పారదర్శకంగా ఎరువుల పంపిణీ చేయాలి: జేడీఏ ఎం.సుబ్రహ్మణ్యేశ్వరరావు**



**వేంపల్లె మన జనప్రగతి జూన్ 08:-**జిల్లాలో రైతులకు ఎరువుల పంపిణీలో ఎలాంటి అక్రమాలను సహించబోమని జిల్లా వ్యవసాయ శాఖ సంచాలకులు (జేడీఏ) ఎం. సుబ్రహ్మణ్యేశ్వరరావు హెచ్చరించారు. సోమవారం వేంపల్లెలోని పలు ఎరువుల దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏపీ ఎయిమ్స్ యాప్ ద్వారా రైతులకు సబ్సిడీ ఎరువులను పారదర్శకంగా పంపిణీ చేయాలని సూచించారు. రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలు, విస్తీర్ణం ఆధారంగా యూరియా, డీఏపీ తదితర ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకే అందించాలని ఎరువుల దుకాణదారులకు ఆదేశించారు.రైతు సేవా కేంద్రాలు, ప్రైవేటు ఎరువుల దుకాణాలు, సహకార సంఘాల ద్వారా ఏపీ ఎయిమ్స్ యాప్‌లో నమోదు చేసిన రైతులకు మాత్రమే నిర్దేశిత మోతాదులో ఎరువులు పంపిణీ చేయాలని తెలిపారు. యాప్ వినియోగాన్ని తప్పనిసరి చేస్తూ, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ తనిఖీల్లో జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయ సహాయ సంచాలకురాలు మాధవి, టెక్నికల్ వ్యవసాయ అధికారి సుమంత్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారులు చెన్నారెడ్డి, బాలగంగాధర్‌రెడ్డి, ఏఈఓ మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ ఫిర్యాదులను అత్యధిక ప్రాధాన్యతతో నిర్ణీత గడువు లోగా చట్ట పరిధిలో పరిష్కరించాలి

**- జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్**



**కడప టౌన్ మన జనప్రగతి జూన్ 08:-** జిల్లా పోలీస్ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ పాల్గొని, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మొత్తం 191 ఫిర్యాదులు పిజిఆర్ఎస్ కు వచ్చాయి. పిజిఆర్ఎస్ కార్యక్రమానికి విచ్చేసిన వృద్ధులు, దివ్యాంగుల వద్దకే జిల్లా ఎస్పీ వెళ్లి ఫిర్యాదు లను స్వీకరించారు. చట్ట పరిధిలో న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ , ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలో న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు.**ఎస్పీ పేర్కొన్న ముఖ్య అంశాలు :-**పోలీస్ శాఖ ద్వారా పరిష్కారం అయ్యే ప్రతి ఫిర్యాదును ప్రజలు స్వేచ్ఛగా మా దృష్టికి తీసుకురావాలని కోరుతున్నాం.ప్రజల నుండి అందిన సదరు ఫిర్యాదులను నిర్ణీత సమయంలో చట్ట పరిధిలో పరిష్కరిస్తాం. ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు తమ వినతులను విన్నవించుకున్నారు. వాటిపై సంబంధిత పోలీస్ అధికారులతో జిల్లా ఎస్.పి నేరుగా మాట్లాడి సమస్యను చట్టపరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు.కార్యక్రమం లో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్ ) కె. ప్రకాష్ బాబు , స్పెషల్ బ్రాంచ్ డి. ఎస్పీ ఎన్. సుధాకర్, డి.టి.సి డి.ఎస్పీ అబ్దుల్ కరీం తో పాటు పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బంది సంక్షేమానికి మరో ముందడుగు

**ట్రాఫిక్ పోలీసులకు సమ్మర్ కిట్స్ అందజేసిన వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్**



**కడప మన జనప్రగతి జూన్ 08:-** వేసవి కాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఎండల్లో ప్రజల రక్షణ కొరకు విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసుల ఆరోగ్యం, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వారి సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఆదేశాల మేరకు జిల్లాలోని కడప, ప్రొద్దుటూరు, పులివెందుల ట్రాఫిక్ పోలీసు స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న 120 మంది పోలీస్ సిబ్బందికి హ్యాట్స్, చలువ కళ్ళద్దాలు,మాస్క్ లు, ORSప్యాకెట్స్, మరియు వాటర్ బాటిల్ తో కూడిన సమ్మర్ కిట్స్ ను కడప నగరంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సోమవారం ఉదయం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ చేతుల మీదుగా పంపిణీ చేసారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వేసవి కాలంలో మండు టెండలో ట్రాఫిక్ విధులు నిర్వహించడం చాలా కష్టంతో కూడుకున్నదన్నారు. రోజంతా రహదారులపై ట్రాఫిక్ నియంత్రణ బాధ్యతలు నిర్వర్తించే పోలీసు సిబ్బంది తీవ్రమైన ఎండ, వడగాల్పుల ప్రభావానికి గురికాకుండా ఉండేందుకు ట్రాఫిక్ పోలీసుల ఆరోగ్యం, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర డిజిపి గారి ఆదేశాల మేరకు వేసవిలో ఉపశమనం పొందడానికి హ్యాట్స్, చలువ కళ్ళద్దాలు,మాస్క్ లు, ORS ప్యాకెట్స్ మరియు మిల్టన్ వాటర్ బాటిల్ తో కూడిన సమ్మర్ కిట్స్ ను జిల్లాలో ట్రాఫిక్ విధులు నిర్వర్తించే సిబ్బందికి అందజేయడమైనదన్నారు. ఈ సమ్మర్ కిట్లు పోలీసు సిబ్బందికి ఎండ ప్రభావం నుంచి కొంత ఉపశమనం కలిగించడమే కాకుండా, విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు తోడ్పడతాయని పేర్కొన్నారు. అలాగే విధుల్లో ఉన్న సిబ్బంది వడ దెబ్బ వంటి ప్రమాదకర పరిస్థితులకు లోను కాకుండా తరచూ నీరు, ORS తాగడం, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వేసవిలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటూనే ప్రజలకి [illegible] సేవలందించాలని జిల్లా ఎస్పీ సూచించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమంలో ఎంతో శ్రద్ధ తీసుకుంటూ వేసవిలో సమ్మర్ కిట్ ను అందించిన జిల్లా ఎస్పీ కి సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటుగా అడిషనల్ ఎస్.పి(అడ్మిన్) కె.ప్రకాష్ బాబు , కడప ఇంచార్జ్ డి.ఎస్.పీ ఇ.బాలస్వామి రెడ్డి ఎస్బీ సిఐ సదాశివయ్య, ట్రాఫిక్ సిఐ తులసీరామ్,ట్రాఫిక్ ఎస్.ఐలు నారాయణ, నాగరాజు, సిద్దయ్య, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్ మరియు ట్రాఫిక్ పోలీసు స్టేషనులో పని చేసే అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174